


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 188, పేజీలు - 09

శుక్రవారం, అక్టోబర్ 06, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## సుప్రీంకోర్టుకు మీడియా సంస్థల లేఖ

**- భయంతో పనిచేయాల్సి వస్తోందని ఆవేదన - సీజేఐకి జర్నలిస్టుల లేఖ**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఇటీవల కాలంలో దేశంలో పాత్రికేయులపై దాడులు, వేధింపులు ఎక్కువైపోయిన సంగతి తెలిసిందే. అలాగే మీడియా సంస్థలపైన దాడులు, ఈడీ వంటి వాటితో తనిఖీలు, వేధింపులు షరామామూలై పోయాయి. ఈ నేపథ్యంలో 15 మీడియా సంస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశాయి. నిజాలను నిర్భయంగా వెలుగెత్తి చాటుతున్న జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని విన్నవించాయి. దేశంలోని దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ జర్నలిస్టులను విచారించేందుకు, వారి నుంచి పత్రాలు, హార్డ్ డిస్కులు, ఫోన్లు, ల్యాప్‌టాప్ లు వంటివి స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక విధివిధానాలను రూపొందించాలని 15 మీడియా సంస్థలు కోరాయి. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశాయి. జర్నలిస్టులపై ప్రతీకార దాడులు జరగకుండా చూడాలని మీడియా సంస్థలు సుప్రీంకోర్టుకు విన్నవించాయి. జర్నలిస్టులు నిజాలు మాట్లాడగలిగినంత కాలం దేశంలో స్వేచ్ఛ సురక్షితంగా ఉంటున్నట్టు భావించాలని పేర్కొన్నాయి. కొద్దిరోజుల క్రితం న్యూస్ క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్ లో పనిచేసే 46 మంది ఉద్యోగుల ఇళ్లలో ఢిల్లీ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేసిన అంశాన్ని మీడియా సంస్థలు తమ లేఖ ద్వారా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తెచ్చాయి. దేశంలోని దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని మీడియా సంస్థలు తమ లేఖలో అభ్యంతరం వ్యక్తం చేశారు. దర్యాప్తు సంస్థలను కేంద్రం తమపై ఆయుధాలుగా ఉపయోగిస్తోందని విమర్శించాయి. దేశంలో చాలా మంది పాత్రికేయులు తమపై ప్రతీకార దాడులు జరుగుతాయనే భయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నాయి. జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించి కొంతమంది జర్నలిస్టులు రాసే వార్తలను ప్రభుత్వం

6లో ▶





## నిర్మలా సీతారామన్‌తో సీఎం జగన్ భేటీ

న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులను కలిశారు. తొలుత నార్త్ బ్లాక్‌కు చేరుకున్న జగన్మోహన్ రెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ బకాయిల గురించి కేంద్ర మంత్రి వద్ద ప్రస్తావించడంతో పాటుగా పోలవరం నిధులను త్వరగా విడుదల చేయాలని విన్నవించినట్లుగా సమాచారం. సీఎం జగన్ వెంట ఆ పార్టీ ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి కూడా ఉన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ తర్వాత కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్‌ను సీఎం జగన్ కలిశారు. తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలు, ఇతర అంశాలపై చర్చించారు. శుక్రవారం (అక్టోబరు 6) ఉదయం విజ్ఞాన్ భవన్‌లో వామపక్ష తీవ్రవాదం నిర్మూలనపై జరిగే సదస్సులో సీఎం జగన్ పాల్గొననున్నారు. నేడు రాత్రి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాతో సీఎం జగన్ సమావేశం కానున్నట్లు సమాచారం.



## ప్రచారంలో దూసుకెళ్తున్న కేటీఆర్

**- పోటీగా వస్తున్న హరీశ్ రావు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఇప్పటికే గులాబీ పార్టీ అధినేత 115 మంది అభ్యర్థులను ప్రకటించారు. ఇటు కేటీఆర్, హరీశ్ రావు జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ముఖ్యంగా కేటీఆర్ రోజుకు రెండు నుంచి మూడు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కేటీఆర్ సోమవారం నల్గొండ జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐటీ టవర్ ను ప్రారంభించారు. ఆ తర్వాత పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో కూడా పర్యటించారు. జిల్లాల్లో పర్యటిస్తునే హైదరాబాద్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు. తన పర్యటనలో కేటీఆర్ తెలంగాణ అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. గత 9 ఏళ్లలో చేసిన

6లో ▶

## మోదీ పర్యటనతో బీజేపీలో మార్పు వచ్చిందా.?

**- ఎవరికి వారే అన్న రీతిలో బీజేపి నాయకుల తీరు**
**- కొన్ని రోజులుగా వెనకబడిన రాష్ట బీజేపి మోదీ పర్యటనలతో పుంజుకునేనా**
**- కర్ణాటక ఎన్నికల్లో ఓటమితో లోపించిన పార్టీ పరిస్థితి.**
**- కేసీఆర్ పై మోదీ విమర్శలతో బీఅర్ఎస్ లో అలజడి మొదలైందా**
**- రాష్టంలో పార్టీ పరిస్థితిపై కేంద్ర నాయకత్వం దృష్టి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో గత కొన్నాళ్లుగా తెలంగాణ బీజేపీ వెనకబడింది. ముఖ్యంగా కర్నాటక ఎన్నికల్లో ఊహించని విధంగా ఆ పార్టీ ఘోరగా ఓటమిపాలు కావడంతో అప్పటి నుంచి తెలంగాణ రాష్ట్ర బీజేపీలో అంతర్మథనం మొదలైంది. కర్ణాటకలో భారతీయ జనతాపార్టీ బలంగా ఉన్నప్పటికి

6లో ▶

## తెలంగాణలో ఏకపక్షంగా ఓట్లు తొలగించలేదు

**- సీఈసీ రాజీవ్ కుమార్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఏకపక్షంగా ఓట్లు తొలగించామనడం సరికాదన్నారు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్. 2022-23లో 22 లక్షల ఓట్లు తొలగించామన్న ఆయన డెత్ సర్టిఫికెట్లు ఉన్న వాటినే ఓటర్ జాబితా నుంచి తొలగించామన్నారు. అప్లికేషన్ వచ్చిన తర్వాతే ఓటర్లను జాబితా నుంచి పేర్లు తొలగించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాను ఎంతో పారదర్శకంగా రూపొందించినట్లు వెల్లడించారు.

### తెలంగాణలో 3.17 మంది ఓటర్లు

తెలంగాణలో 3.17 మంది ఓటర్లు ఉన్నారని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. ట్రాన్స్ జెండర్లు 2,557, వందేళ్లు దాటిన ఓటర్లు 7,600 మంది ఉన్నారని తెలిపారు. 8.11 లక్షల మంది యువకులు తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్నట్లు

6లో ▶

## మళ్లీ రిమాండ్ పొడిగింపు

**- స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు మరో షాక్**
**- మరోసారి రిమాండ్‌ను పొడిగించిన ఏసీబీ న్యాయస్థానం**
**- అక్టోబర్ 16 వరకు రిమాండ్ పొడిగిస్తూ తీర్పు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్టయి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నార చంద్రబాబు నాయుడుకు మరోసారి షాక్ తగిలింది. మరోసారి ఏసీబీ న్యాయస్థానం చంద్రబాబు రిమాండ్‌ను పొడిగించింది. ఈసారి మరో 14

6లో ▶



# గంగపుత్రులకు ఓసీ స్టేటస్ కల్పిస్తే
# రాజకీయాలే చేసుకుంటాం

- సందిగ్ధంలో 31 లక్షల మంది సాంప్రదాయక మత్స్యకారులు
- బీసీ-ఏలో కేవలం 7 శాతమే రిజర్వేషన్ ఉందని ఆవేదన
- అగ్రవర్ణాలకు 10 శాతం ఈబీసీ రిజర్వేషన్ ఉన్నట్లు వెల్లడి
- ఓసీ స్టేటస్ ఇస్తే చట్టసభల్లోకైనా వెళ్తామని స్పష్టం
- రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని విజ్ఞప్తి






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో గంగపుత్రులు, బెస్తలుగా సాంప్రదాయక మత్స్యకారులుగా కొనసాగుతున్న తమను ఓసీ గ్రూపుగా గుర్తించాలని ఆ కులస్తులు రాష్ట్ర ప్రభుత్వాన్ని, బీసీ కమిషన్ ను కోరుతున్నారు. బీసీ-ఏలో ఉన్న గంగపుత్రులను రాజకీయ పార్టీలు చిన్న చూపు చూస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఓసీలుగా చలామణి అయితే కనీసం రాజకీయంగానైనా బాగుపతామని, అక్కడ ఈబీలుగా ఉన్న 10 శాతం రిజర్వేషన్ అందుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. తరతరాలుగా ఉన్న వెనుకబాటుతో విద్య, ఉద్యోగాలకు దూరమయ్యాయని, సామాజిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ వాటా దక్కలేదని గంగపుత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### టీఎస్ పోలీస్ కొలువుల్లో అన్యాయం..

తెలంగాణ పోలీస్ నియామక మండలి బుధవారం సాయంత్రం కానిస్టేబుల్ తుది ఫలితాలను వెల్లడించింది. ఈ మేరకు మొత్తంగా 15,750 పోస్టులకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేశారు. దీంతో రిజర్వేషన్ పరంగా బీసీ-ఏ అభ్యర్థులకు, గంగపుత్రులకు అన్యాయం జరిగిందని ఆయా కులస్తులు వాపోయారు. ఈబీసీ వాళ్లకంటే తమకు ఎక్కువ మార్కులు వచ్చినా తమకు కొలువులు దక్కలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అటు బీసీ-బీ, బీసీ-డీలోనూ పలు సామాజిక వర్గాల అభ్యర్థులకూ ఇదే దుస్థితి ఎదురైందని తీవ్రంగా విచారం వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్ అంశాలు, రోస్టర్ లెక్కలు కొలువులను తారుమారు చేస్తున్నాయని వాపోయారు.

### బీసీ-ఏకి 7, ఈబీసీలకు 10 శాతం రిజర్వేషన్..

బీసీ-ఏలో సుమారు 56 వెనుకబడిన, అత్యంత వెనుకబడిన కులాలు ఉన్నాయని, ఇది బీసీ జనాభాలో 15 శాతంగా ఉంటుందన్నారు. అయితే ఈబీసీలుగా ఉన్న అగ్రవర్ణ పేదలు 5 శాతం ఉంటే 10 శాతం రిజర్వేషన్ దక్కుతోందని, ఈ మేరకు బీసీ-ఏలో కేవలం 7 శాతం రిజర్వేషన్ మాత్రమే అమలవుతోందని వాపోయారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే బీసీ-ఏ కోటా పెంచాలని ప్రభుత్వాన్ని, బీసీ కమిషన్ ను కోరుతున్నారు.
బీసీ-ఏ గ్రూపులోని 67 కులాలకు కలిపి కేవలం 7 శాతం రిజర్వేషన్ ఇస్తున్నారని, దీన్ని కనీసం 15 శాతానికి పెంచాలని కోరుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో బీసీల జనాభా 50 శాతానికి దాటిపోయిందని, ఈ మేరకు బీసీలోని ప్రధాన ఏ,బీ,డీలకు 15 చొప్పున రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

### తెలంగాణ, బిహార్ ను ఫాలో కావాలి..

తాజాగా బిహార్ సర్కార్ కుల జనగణన చేపట్టింది. ఈ మేరకు ఆయా వివరాలను సైతం విడుదల చేసింది. తాజా లెక్కల మేరకు బిహార్ జనాభా 13 కోట్లుగా తేల్చింది.
ఓబీసీలు - 27.12 శాతం,
ఎంబీసీలు - 36.01 శాతం,
ఎస్సీ - 19.65 శాతం,
ఎస్టీ - 1.68 శాతం
ఓసీ - 15.52 శాతం
మొత్తం బీసీలు 63.13 శాతంగా ప్రకటించింది. తెలంగాణలోనూ కుల గణన చేపట్టాలని ఎప్పట్నుంచో డిమాండ్ ఉంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ముందడుగు వేయలేదు. రాష్ట్రం వచ్చిన కొత్తలో 2014లో సమగ్ర కుటుంబ సర్వే పేరిట తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వే వివరాలను వెల్లడించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనూ కుల గణన చేయాలనే డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది.

### గంగపుత్రులకు ఓసీ స్టేటస్ కావాలి..

రాష్ట్ర వ్యాప్తంగా 25-30 లక్షల మంది గంగపుత్రులు ఉన్నారని, చేపల వృత్తితో ఆశించిన ఆదాయం రాక కుటుంబ పోషణ భారంగా మారుతోందని మొరపెట్టుకుంటున్నారు. మరోవైపు విద్య, ఉద్యోగాల పరంగా ఇప్పటికీ తమకు ఐఏఎస్, ఐపీఎస్ లాంటి అఖిల భారత సర్వీసులు ఉన్న వారు ఒక్కరూ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది సంవత్సరాల చరిత్ర కలిగిన తమ కులానికి ఇప్పటికీ ఒక్క మంత్రి కూడా లేదని, చట్టసభల్లోనూ పెద్దగా ప్రాతినిథ్యం లేదని వాపోయారు. బీసీ-ఏ గ్రూపులో రిజర్వేషన్ శాతం చాలక 56 కులాలు ఇప్పటికీ వెనుకబడే ఉన్నాయన్నారు. జనాభా ధామాష ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచాల్సిన సమయం దాటిపోతోందని, అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదని గంగపుత్రులు మదనపడుతున్నారు.

### తెలంగాణలో కేవలం 50 శాతమే రిజర్వేషన్లు..

విద్య, ఉద్యోగాల్లో ఆర్థికంగా వెనుకబడినవారికి (ఈబీసీ)లకు 10 శాతం రిజర్వేషన్లను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో బలహీనవర్గాలకు - ఎస్సీ, ఎస్టీ, బీసీ ఏ,బీ,సీ,డీలకు కలిపి 50 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉంది. అయితే కొత్తగా కేంద్రం చట్టంతో ఈబీసీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. దీని కారణంగా మొత్తం రిజర్వేషన్లు 60 శాతానికి చేరుకున్నాయి.

### సవరణ ప్రతిపాదన :

బీసీ-ఏ 15 శాతం
బీసీ-బీ 15 శాతం
బీసీ-డీ 20 శాతం
బీసీల జనాభా దామాష ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు అందుకుని సామాజికంగా, ఆర్థికంగా వెనుకబాటును తొలగించుకుని, సమ సమాజ స్థాపన కోసం మార్గం సుగమం అవుతుంది.

### ఆయా గ్రూపుల వారీగా కులాలు

ఎస్సీ - 59 కులాలు
ఎస్టీ - 32 కులాలు
బీసీ-ఏ 67 కులాలు
బీసీ-బీ 28 కులాలు
బీసీ-డీ 51 కులాలు
బీసీ-ఈ 14 (బీసీ ముస్లింలు)

### తమిళనాడు తరహాలో తెలంగాణ నడవాలి

తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. చట్టప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే రూల్ ఉన్నా దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధికంగా 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఏర్పడింది. ఈ మేరకు తెలంగాణ సైతం తమిళనాడు బాటలో నడవాలని బీసీ కులాలు కోరుకుంటున్నాయి.

### డీఎంకే హయాంలో బీసీలకు 31 శాతం..

1969లో ఎన్ సత్తనాథన్ నేతృత్వంలో తమిళనాడు బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు. 1971లో డీఎంకే ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 31 శాతానికి పెంచింది. ఈ క్రమంలోనే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను సైతం 16 శాతం నుంచి 18 శాతానికి పెంచింది. దీంతో రిజర్వేషన్లు మొత్తంగా 49 శాతానికి ఎగబాకాయి.

### రామచంద్రన్ కాలంలో 69 శాతం..

అనంతరం ఎంజీ రాంచంద్రన్ సర్కార్, కేవలం బీసీ రిజర్వేషన్లను మాత్రమే భారీగా పెంచింది. ఈ మేరకు 31 శాతం నుంచి 50 శాతానికి పెంచింది. ఈ క్రమంలోనే 49 శాతం ఉన్న రిజర్వేషన్లు 69 శాతానికి అమాంతం పెరిగినట్లైంది.
మరోవైపు రిజర్వేషన్ల శాతం 50 మించకూడదని 1992లోనే సుప్రీం తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలోనే రెండో బీసీ కమిషన్ 1993లో ఏర్పాటైంది.
తమిళనాడు ప్రభుత్వం 1993లో రిజర్వేషన్ అంశాలపై అసెంబ్లీలో చట్టం చేసింది. ఇందులో భాగంగానే అప్పటి కేంద్రాన్ని ఒప్పించి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్పించగా, 69 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి.

# గెలిచిన తర్వాత కాంగ్రెసోళ్లు అందరూ బీజేపీలోకి జంప్

## - మంత్రి కేటీఆర్ ఆసక్తికర కామెంట్స్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బీజేపీతో కలిసిపోయారని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ మనిషి అని కెప్టెన్ అమరీందర్ సింగ్ సోనియాకు లేఖ రాశారన్నారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ ఇస్తున్నామని, రాష్ట్రంలో కరెంట్ కోతల్లేవని అన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా కావాలంటే ఇంకా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ప్రజల కోసం బస్తీ దవాఖానాలు, అన్నపూర్ణ క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రసూతి కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్తే కేసీఆర్ కిట్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వ స్కూళ్లల్లో సన్నబియ్యంతో ఆహారం అందిస్తున్నామని, రేపటి నుంచి ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్ అందజేస్తామని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరిగిన ప్రగతి నివేదన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. రాజకీయాల్లో జవాబుదారీతనం, పారదర్శకత ఉన్న నాయకుడు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. ఐటీ వృద్ధి రేటులో బెంగళూరును మనం దాటిపోయాం. పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. నగరానికి నాలుగు పక్కల కొత్త ఆస్పత్రులు కడుతున్నాం. బీజేపీ వాళ్లు నీటి వాటా తేల్చరు.. కాంగ్రెసోళ్లు కేసులేసి ఇబ్బంది పెడతారు. మేం తెలంగాణ ప్రజలకు ఏ టీమ్‌గా ఉంటాం. గెలిసిన కాంగ్రెసోళ్లు బీజేపీలోకి జంప్ అవుతారు. 15 లక్షలు మోదీ ఇస్తా అన్నాడు కానీ అంతా దోచి ఆయన దోస్తు అదానీకి కట్టబెట్టాడు అని ఆరోపించారు.సూపర్ స్టార్ రజనీకాంత్ సింగపూర్‌లా హైదరాబాద్ కనిపించిందని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా హైదరాబాద్ అభివృద్ధి వాస్తవం. 40 శాతం మందులు, వ్యాక్సిన్లు మూడో వంతు మన దగ్గర తయారు అవుతున్నాయి. హైదరాబాద్‌లో శాంతి భద్రతలను కాపాడుకోవాలి.. అందుకే కమిట్మెంట్‌తో పనిచేస్తున్నాం. రూ.450 ఉన్నప్పుడు మోదీ సిలిండర్ ధరల మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఇప్పుడు ఏమో ఎన్నికల కోసం తగ్గిస్తున్నట్లు బిల్డప్ ఇస్తున్నారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణకు చేసింది ఏమీ లేదు. కానీ ఇప్పుడు ఆరు గ్యారెంటీలు అంటూ డ్రామా ఆడుతున్నారు అని కేటీఆర్ అన్నారు. కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లిలో మంచినీటికి ఎంతో ఇబ్బంది ఉండేది ప్రస్తుతం 2050 వరకు పూర్తి స్థాయిలో మంచినీటి సమస్య లేకుండా చేశాము. ప్రస్తుతం రోజు విడిచి రోజు మంచి నీరు ఇస్తున్నాం. రాబోయే రోజులలో హైదరాబాద్‌లో 24 గంటలు మంచినీటి సరఫరా చేసేలా కృషి చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా రెడ్ కార్పెట్‌తో ఇండస్ట్రీస్‌ని వెల్కమ్ చేస్తున్నాము. హైదరాబాద్‌లో ఐటీ రంగం 3 శాతం పెరిగింది. భారతదేశంలో ఉత్పత్తి అయ్యే మందులలో 40 శాతం మన హైదరాబాద్ నుండే ఉత్పత్తి అవుతున్నాయి. విద్యా రంగంలో గురుకుల పాఠశాలలో ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయలు ఖర్చు పెట్టి విద్యను అందజేస్తున్నాం. రాష్ట్రంలో 1000 కోట్లతో ప్రారంభించిన స్ట్రాటజిక్ నాళా డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా మరో 500 కోట్లను త్వరలో విడుదల చేస్తాం. 9 వందల 30 వేల కోట్లతో కూకట్ పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఎమ్మెల్యే చేయడం జరిగింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

# తెలంగాణలో కారు కాదు
# హస్తానిదే హవ

- లోక్ పోల్ ప్రీపోల్ సర్వే ఫలితాలు
- అన్ని సర్వే ఫలితాలకు భిన్నంగా లోక్ పాల్ సర్వే



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికల పండుగ దగ్గరపడింది. రేపో మాపో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడనుంది. అయితే ఇప్పటికే రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్ని కసరత్తు మొదలుపెట్టేశాయి. అందులోనూ అధికార పార్టీ బీఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థుల లిస్టును కూడా విడుదల చేసింది. మిగితా పార్టీలు కూడా అభ్యర్థుల లిస్టుకు తుదిమెరుగులు దిద్దుతున్నాయి. కాగా అన్ని పార్టీలు షెడ్యూలు విడుదలకు ముందే రాష్ట్రమంతా బహిరంగ సభలు నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టేశాయి. అయితే ఈసారి ఎలాగైనా అధికారం తమదేనని హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సృష్టించనున్నారంటూ బీఆర్ఎస్ నేతలు ఏకరువు పెడుతున్నారు. మరోవైపు.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కూడా బీఆర్ఎస్ మీద ప్రజల్లో వ్యతిరేకత ఉందని ఈసారి అధికారం కచ్చితంగా తమదే అంటూ ఎవరికి వారు ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పలు సర్వేలు కేసీఆర్‌కే మళ్లీ తెలంగాణ ప్రజలు పట్టం కడుతున్నారని చూపిస్తే లోక్ పోల్ సర్వేలో మాత్రం అనూహ్య ఫలితాలు వెలువడ్డాయి. ఎన్ని సర్వేలు చేసినా ఈసారి కారుదే జోరు అని చెప్తున్న తరుణంలో లోక్ పోల్ సర్వేలో మాత్రం హస్తానిదే హవా నడుస్తుందని తేలింది. లోక్ పోల్ ప్రీపోల్ సర్వేలో అధికార బీఆర్ఎస్ పార్టీకి 45 నుంచి 51 సీట్లు మాత్రమే వస్తాయని కాంగ్రెస్ పార్టీకి మాత్రం 61 నుంచి 67 సీట్లు రానున్నట్టు ఫలితాలు వెల్లడయ్యాయి. ఇక ఈసారి తెలంగాణలో తప్పకుండా కాషాయ జెండా ఎగరేస్తామని చెప్తున్న బీజేపీ మాత్రం 2 నుంచి 3 సీట్లకే పరిమితం కానుందని సర్వే ఫలితాలు చెప్తున్నాయి. ఇక ఏఐఎంఐఎంకు 6 నుంచి 8 సీట్లు వస్తాయని ఇతరులకు ఒక సీటు వచ్చే అవకాశాలున్నట్టు లోక్ పోల్ సర్వే చెప్తోంది.అయితే సీట్ల విషయంలో బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ పార్టీకి సుమారు 15 సీట్లకు పైగానే వ్యత్యాసం కనిపిస్తోన్నా ఓటింగ్ విషయంలో మాత్రం పెద్దగా డిఫరెన్స్ కనిపించట్లేదు. బీఆర్ఎస్ పార్టీకి 39 నుంచి 42 శాతం ఓటింగ్ వస్తుందని అంచనా వేయగా కాంగ్రెస్‌కు కూడా 41 నుంచి 44 శాతం ఓటింగ్ వచ్చే అవకాశం ఉందని సర్వే చెప్తోంది. ఇక 2 నుంచి 3 సీట్లు మాత్రమే గెలుచుకునే బీజేపీ మాత్రం 10 నుంచి 12 శాతం ఓటింగ్ సంపాధించుకునే అవకాశం ఉంది. కాగా ఆరు నుంచి 8 సీట్లు గెలుచుకునే ఎంఐఎం పార్టీకి మాత్రం మూడు నుంచి 4 శాతం ఓటింగే వచ్చే అవకాశం ఉందని లోక్ పోల్ సర్వేలో తేలింది. ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 30 వరకు తీసుకున్న 60 వేల శాంపిల్స్ ఆధారంగా ఈ సర్వే చేసినట్టు లోక్ పోల్ సంస్థ తెలిపింది. అయితే కర్ణాటక ఎన్నికల సమయంలోనూ లోక్ పోల్ సంస్థ సర్వే నిర్వహించింది. కాగా ఈ సర్వే అంచనా ఫలితాలకు అతి చేరువగా వాస్తవ ఫలితాలు రావటం గమనార్హం. మరి తెలంగాణలో ఎలాంటి ఫలితాలు రానున్నాయనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# కొమురెల్లి మల్లన్నకు ఐటీ నోటీసులు

- 28 ఏండ్ల నుండి పన్నుకి ఎగనామం
- కొములవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి ఐటీ నోటీసులు
- 28 ఏళ్లుగా ఆదాయపు పన్ను కట్టనందుకు నోటీసులు
- సుమారు రూ.11 కోట్ల పన్ను కట్టని కొమురవెల్లి ఆలయ అధికారులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పెద్ద పెద్ద వ్యాపార వేత్తలు, బడా బడా కంపెనీలు, పేరు మోసిన పొలిటికల్ లీడర్లు, ఫేమస్ అయిన సినీ తారలు ఇలా చాలా మందికి ఐటీ నోటీసులు ఇవ్వటం చూశాం. ఎందుకంటే వాళ్లకు వచ్చే పైసలను బట్టి ప్రభుత్వానికి ఆదాయ పన్ను కట్టాల్సి ఉన్నా అది సకాలంలో కట్టకపోయినా కట్టకుండా ఎగనామం పెట్టినా అధికారులు చూసి చూసి చివరికి నోటీసులు ఇస్తుంటారు. అయితే అలా ఎగనామం పెట్టేది మనుషులైనా, కంపెనీలైనా నోటీసులు ఇచ్చే అధికారులు ఈసారి ఏకంగా దేవుడికి కూడా నోటీసులు పంపించారు. ఎవరికో కాదు తెలంగాణ ప్రజల కొంగు బంగారమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామికి నోటీసులు ఇచ్చారు ఐటీ అధికారులు. సిద్దిపేట జిల్లాలో ఉన్న కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి ఐటీ అధికారులు నోటీసులు పంపించారు. గురువారం ఉదయం కొమురెల్లి మల్లన్నకు ఇచ్చిన ఈ నోటీసుల్లో ఏకంగా 11 కోట్ల రూపాయలు పన్ను చెల్లించాలంటూ అధికారులు పేర్కొన్నారు. 1995 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఐటీ రిటర్న్‌లు ఆదాయపు పన్ను శాఖకు సమర్పించలేదని వివరించారు. అంతే కాదు ఆదాయపు పన్ను మినహాయింపు కోసం గడువు ముగిసినా 12 ఏ రిజిస్ట్రేషన్ చేయించలేదని తెలిపారు. కాగా ఇప్పుడు 1995 నుంచి ఐటీ రిటర్న్‌లు, ఆడిట్ వివరాలు సమర్పించాలని నోటీసుల్లో ఐటీ శాఖ ఆదేశించింది. కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ అధికారుల నిర్లక్ష్యంతోనే ఐటీ నోటీసులు జారీ అయినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే దేవాలయానికి కూడా ఐటీ అధికారులు నోటీసులు జారీ చేయటం చూసి భక్తులు ఆశ్చర్యపోతుండగా కట్టాల్సిన పన్ను చూసి నోరెళ్లబెడుతున్నారు.

# సైకో సీఎం జగన్ పాలనకు
# రోజులు దగ్గరపడ్డాయి

- కాకినాడ సిటీ ఎమ్మెల్యే అవినీతిలో సిద్ధహస్తులు
- కాకినాడ టీడీపీ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పావని

**కాకినాడ** రాష్ట్రంలో సైకో సీఎం జగన్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని అతన్ని త్వరలోనే ఇంటికి పంపించే రోజులు ఉన్నాయని అలాగే కాకినాడ సిటీ ఎమ్మెల్యే అవినీతి చేయడంలో సిద్ధస్తుడయ్యాడంటూ కాకినాడ టీడీపీ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుంకర పావని పేర్కొన్నారు. రానున్న ఆరు నెలల కాలంలో రాష్ట్రంలో తమ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలందరికీ సుపరిపాలన అందుతుందని ఆమె చెప్పారు. గురువారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో పావని విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ 45 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్ల పాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబును జైల్లో పెట్టారని వైకాపా శ్రేణులు శునకానందం పొందుతున్నారన్నారు. చంద్రబాబుని జైల్లో పెట్టలేదని అభివృద్ధి మాత్రమే జైల్లో బంధించారంటూ చెప్పకొచ్చారు. కాకినాడ నగరంలో ఎమ్మెల్యే అవినీతిలో బాగా ఆరితేరిపోయారని అతనిని కూడా ఇంటికి పంపించే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే తమ పార్టీ అధినేత మాజీ సీఎం చంద్రబాబు భార్య భువనేశ్వరిపైన అసెంబ్లీలోనూ, కాకినాడ సభలో పవన్ను వ్యక్తిగతంగాను విమర్శించారని చెప్పారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, మంత్రులు సభ్య సమాజం సిగ్గుపడేలా వాళ్ల వ్యాఖ్యలు, వ్యవహార శైలి ఉంటుందన్నారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో చేసిన అభివృద్ధి చెప్పుకోలేని స్థితిలో సీఎం జగన్, రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. భువనేశ్వరిపై రోజా అనవసర వ్యాఖ్యలు చేసినా సీఎం జగన్ అదుపులో పెట్టుకోకపోవడం ఆయన వైఫల్యమేనన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా, పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి లేని స్థితికి సీఎం జగన్ తీసుకొచ్చారన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టారని ఆయన న్యాయ వ్యవస్థపై న్యాయ పోరాటం చేసి ఏ అవినీతికి పాల్పడకుండా బయటకు వస్తారని చెప్పారు. జగన్ తిరిగి జైలుకెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్రం నుంచి వైసీపీని వదిలించుకుంటే రానున్న కాలంలో రాష్ట్ర భవిష్యత్తు ఎంతో బాగుంటుందని పావని చెప్పారు. 12 వేల రూపాయలు జీతం తీసుకుని చాలీచాలని ఆదాయంతో బతుకుతుంటే వారికి ప్రభుత్వ పథకాలు రద్దు చేయడం పట్ల పావని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే గెలిచిన మూడేళ్లకే అతని అవినీతి పెచ్చు మీరడంతో నగర ప్రజలు ఎప్పుడు వదిలించుకుందామని నగర ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

# ఎన్డీయే నుంచి జనసేన ఔట్?

**- ఎట్టకేలకు స్పందించిన పవన్ కళ్యాణ్**



**కృష్ణా (ప్రశ్న న్యూస్)** మొత్తం 175 సీట్లు వైసీపీకే వస్తాయని ఆ పార్టీలు నేతలు చెబుతున్నారని, అలాంటప్పుడు జనసేనకు భయపడాల్సిన అవసరం లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలిపారు. టీడీపీ, జనసేన కలిస్తే వైసీపీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. మొత్తం సీట్లు మీకు వస్తే టీడీపీ, జనసేనకు భయపడనక్కర్లేదు కదా? అని ప్రశ్నించారు. ఎన్డీయే కూటమిలో మేము ఉంటే ఏంటి..? లేకపోతే మీకు ఏంటి? అని వైసీపీ నేతలను నిలదీశారు. జనసేనకు 170 ఎమ్మెల్యే సీట్లు, 30 ఎంపీ సీట్లు ఉంటే ప్రతిపక్షాల ఊసే ఎత్తనని, రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా వైసీపీ భవిష్యత్తు తేలుస్తానని అన్నారు. తనపై దాడి చేయడానికి వైసీపీ శ్రేణులు కార్యాలయం చుట్టూ మోహరించారని. ఆ సమయంలోనే తాను పారిపోకుండా ఆఫీసులోనే కూర్చున్నట్లు పవన్ స్పష్టం చేశారు. నాలుగో విడత వారాహి విజయ యాత్రలో భాగంగా కృష్ణా జిల్లాలోని ముదినేపల్లిలో పవన్ కళ్యాణ్ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన అధికారంలోకి రాగానే పెంచిన మద్యం ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మద్యపాన నిషేధం చేస్తామనే అబద్ధపు మాటలు తాను చెప్పనన్నారు. వైసీపీ ప్రభుత్వం దాడులను ప్రోత్సహిస్తుందని, తాము గెలిచిన తర్వాత మీరు నిలబడి ఉంటారా? లేదా? చూడండి అని హెచ్చరించారు. ధైర్యం ఉంటే తాము గెలిచాక మీరు మీ కార్యాలయాల్లోనే ఉండండి అని సవాల్ విసిరారు. కైకలూరులో జనసైనికులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. కైకలూరులో ఒక వంతెన కూడా నిర్మించలేకపోయారని, వంతెనకు 80 శాతం ఖర్చు చేసినా ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. రోడ్లు వేయలేని ముఖ్యమంత్రికి ఓట్లు వేయాలా? అని ప్రశ్నించారు. ఒక వంతెన కట్టలేక 45 గ్రామాలను ఇబ్బంది పెడుతున్నారని, కైకలూరు ఎమ్మెల్యే, ఆయన కుమారుడికి కొమ్ములు విరగ్గొడతామని పవన్ హెచ్చరించారు.ఐదేళ్లు అధికారంలో ఉంటేనే ఇక్కడి ఎమ్మెల్యే, ఆయన కుమారుడికి కొమ్ములు వచ్చాయని, వారి కొమ్ములను విరిచి కింద కూర్చోబెడతామని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. వైసీపీ రహిత ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వం మారిన రోజున కొల్లేరు మొత్తం తిప్పిస్తామన్నారు. ఓ ఎమ్మెల్యే వైఎస్‌కే ఎదురునిలిచినవాడిని నువ్వెంత.? నీ బతుకెంత? అంటూ కైకలూరు ఎమ్మెల్యేకు వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ అద్భుతంగా పాలిస్తే వచ్చే ఎన్నికల్లో గెలవాలని, భయపడుతున్నారంటే తమకు బలం ఉందని ఒప్పుకున్నట్లేనని అన్నారు. ఏపీలో వైసీపీ జెండా తప్ప వేరేది ఉండకూడదా? ఏపీలో ఫ్యాక్షనిజం చేయాలనుకుంటున్నారా? అని పవన్ ప్రశ్నించారు. జనసేన క్యాడర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారని, ఎవరిపై ఏ కేసులు పెట్టారో అన్ని గుర్తు ఉన్నాయని పవన్ వ్యాఖ్యానించారు వారసత్వ రాజకీయాల పట్ల తనకు ఇబ్బందేమీ లేదని, వైఎస్సార్‌ను ఎదురించి కూడా తాను ఎక్కడికీ పోలేదని అన్నారు. సీఎం జగన్ అంచెలంచెలుగా ప్రజల జీవితాలను గుప్పిట్లో పెట్టుకుంటున్నారని ఆరోపించారు. పవన్ బహిరంగ సభకు భారీగా కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. కృష్ణా జిల్లాలో చివరి రోజు యాత్ర కావడంతో జనాలు పోటెత్తారు. అంతకుముందు పవన్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జనసైనికులు భారీగా పాల్గొన్నారు.

# బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేసే దమ్ముందా.?

**- కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీ ముఖ్య నేత బీఎల్ సంతోష్ ను అరెస్టు చేసే దమ్ముందా అని కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా సవాల్ చేసారు. మీ ఎమ్మెల్యేలకు బీజేపీ ఎరవేస్తున్నదని తెలంగాణ ప్రజలకు మొర పెట్టుకున్నది యాదికున్నదా? అదే తెలంగాణలో రాహుల్ గాంధీ గారి భారత్ జోడో యాత్ర నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మీ ఇద్దరు తోడు దొంగలు ఆడిన నాటకం గుర్తొచ్చిందా? అని ఎక్స్ ట్విట్టర్ అకౌంట్‌లో ప్రశ్నించారు. ఆ కేసుకు ఏడాది కావొస్తున్న శుభ సందర్భంలో మీ సర్కారును కూలదోస్తామన్న కుట్రదారు బీఎల్ సంతోష్ హైదరాబాద్ వచ్చారని ఇన్నాళ్లు అడ్రస్ దొరకలేదని తప్పించుకుంటిరి మరి ఇప్పుడైనా ఆయన్ని అరెస్టు చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఆ కట్టుకథను ప్రజలు మర్చిపోతారులే అని అతిథ్యమిస్తారా? లేక సిట్ ను నిద్రలేపి అరెస్టేమైనా చేస్తారా? అని సెటైర్ వేశారు. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫామ్ హౌస్ కేసు విషయం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉంది. ఫామ్ హౌస్ కేసును సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే విచారణ మాత్రం సీబీఐ ప్రారంభించలేదు. తదుపరి నిర్ణయం తీసుకునే వరకూ తదుపరి చర్యలు వద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. హైదరాబాద్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫామ్ హౌస్ లో ముగ్గురు ఎమ్మెల్యేల్ని ప్రలోభపరుస్తూ ముగ్గురు వ్యక్తులు దొరికిపోయారు. వారు బీజేపీతరపున రాయబారులని ఆరోపిస్తూ కేసు పెట్టారు. తెలంగాణ ప్రభుత్వం కేసును సిట్ కు ఇచ్చింది. ఇందులో బీజేపీ పెద్ద నేతలున్నారని ఆరోపిస్తూ సీఎం కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టి మరీ ఫాం హౌస్ కేసులో ఇవిగో సాక్ష్యాలు అంటూ విడుదల చేశారు. మీడియాకు ప్రదర్శించడమే కాదు దేశంలోని అందరి న్యాయమూర్తులు సుప్రీంకోర్టు సీజే దగ్గర నుంచి హైకోర్టు న్యాయమూర్తుల వరకూ అందరికీ పంపారు. అయితే ఇలా ఎలా పంపుతారని అసలు సాక్ష్యాలు ఎలా బయటకు వచ్చాయని చెబుతూ కేసును సీబీఐకి ఇచ్చింది హైకోర్టు . ఫామ్ హౌస్ కేసు అనేక రకాల మలుపులు తిరుగింది. మొదట సిట్ విచారణ జరపగా నిందితులు సిట్ పై నమ్మకం లేదని సీబీఐ దర్యాప్తు కావాలని పిటిషన్ వేశారు. విచారణ జరిపిన హైకోర్టు.. సిట్ దర్యాప్తు తీరు ముందుగానే సాక్ష్యాలు బయటకు రావడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని సీబీఐకి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ కేసు సీబీఐకి వెళ్తే రాజకీయంగా ఇబ్బందులు పడతామని గట్టి నిర్ణయానికి వచ్చిన బీఆర్ఎస్ న్యాయపోరాటం చేయాలని నిర్ణయించుకుంది. వెంటనే సుప్రీంకోర్టుకూ వెళ్లింది.
తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీఎల్ సంతోష్ ప్రయత్నించారని కేసీఆర్ ఆరోపించారు. ఆయనకు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే తర్వాత పరిస్థితి మారింది. అప్పట్లో బీఎల్ సంతోష్ ను అరెస్టు చేస్తారన్న ప్రచారం జరిగింది. అందుకే రేవంత్ రెడ్డి ఇప్పుడీ ప్రకటనలు చేశారు. ప్రస్తుతం బీఎల్ సంతోష్ హైదరాబాద్ లో బీజేపీ సమావేశాల్లో పాల్గొంటున్నారు.

# ఆశ వర్కర్లకు మద్దతు గా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్

**ప్రతిరోజు టెంట్ త్రాగడానికి నీళ్లు ఏర్పాటు చేసిన కార్పొరేటర్**



మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి చౌరస్తాలో ధర్నా చేస్తున్నటువంటి ఆశా వర్కర్లకు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సేవ చేసిన ఆశ వర్కర్లకు అలవెన్సు కూడా ఇవ్వనటువంటి కెసిఆర్ ప్రభుత్వం, ప్రతినిత్యం ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేసే ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు.ఈరోజు ఆశ వర్కర్లు భిక్షాటన చేసి టెంట్లు వేసుకోవడం బాధాకరమని అన్నారు.వెంటనే ఆశ వర్కర్లకు హెల్త్ కార్డులు,ఈఎస్ఐ,పిఎఫ్,డబల్ బెడ్ రూంలో కోటాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు మద్దతుగా ప్రతిరోజు టెంటు త్రాగడానికి నీళ్లు ఏర్పాటు చేస్తానని పూర్తి అండగా ఉంటానని కార్పొరేటర్ శ్రవణ్ హామీ ఇచ్చారు.

# తెలంగాణ కేజ్రీవాల్‌గా మారనున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**- ఢిల్లీ బాటలో పయనిస్తున్న తెలంగాణం - విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకే బీఎస్పీ అగ్రప్రాధాన్యం**

**- అట్టడుగు వర్గాలకు చట్ట సభల్లోకి ప్రవేశం - దోపిడీ వ్యవస్థలు, గుండాయిజం, మహిళలపై నేరాలకు చెక్**





**(హైదరాబాద్ - (ప్రశ్న న్యూస్)** దేశ రాజధాని ఢిల్లీ బాటలో పయనిస్తోంది తెలంగాణ. ఈ మేరకు అఖిల భారత సర్వీసు అధికారి అరవింద్ కేజ్రీవాల్ బాటలోనే ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పయనిస్తున్నారు. గత పదేళ్లుగా సీఎంగా కేసీఆర్ విధానాలు, బీఆర్ఎస్ పాలన, ఆ పార్టీ పద్ధతులతో అట్టడుగు వర్గాలకు న్యాయం చేకూరలేదని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారు. దీంతో రాష్ట్ర ప్రజల ఆలోచనల్లో క్రమంగా మార్పు విస్తృతమవుతోంది. కేవలం ఎన్నికలప్పుడే తాయిలాలు ప్రకటించి ఆ ఎన్నికలకే ప్రభుత్వ పాలనను పరిమితం చేయడం కేసీఆర్ కు అలవాటేనని ప్రజలు అంచనాకు వచ్చారు. దీంతో అధికార బీఆర్ఎస్ పై అన్ని వర్గాల నుంచి సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి. ప్రజల జీవితాల మధ్య అగాధాలను మరింత పెంచుతూ జన జీవన విధానానికి ఆటంకాలు కలిగేలా నిర్ణయాలు తీసుకోవడం పట్ల తీవ్ర ప్రజా వ్యతిరేకత ఏర్పడుతోంది. ఐఆర్ఎస్ నుంచి సీఎం పీఠం వరకు..ఇండియన్ రెవెన్యూ సర్వీసులో కొంత కాలం పనిచేసిన కేజ్రీవాల్, జన లోక్ పాల్ బిల్లు కోసం అన్నా హజారేతో కలిసి ఉద్యమించారు. సమాచార హక్కు చట్టం కోసం పోరాడారు. దీంతో దేశవ్యాప్తంగా విశేష పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. సమాచార హక్కు చట్టం, పేదవారి ఆర్థిక శక్తి పెంచేందుకు కృషి చేశారు. ఈ క్రమంలోనే 2012లో ఆమ్ ఆద్మీ పార్టీని స్థాపించిన కొద్ది కాలంలోనే 2013 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. దీంతో ఢిల్లీ 7వ ముఖ్యమంత్రిగా, అత్యంత విన్న వయసు గల సీఎంగా పదవి బాధ్యతలు తీసుకున్నారు. 1999 డిసెంబరులో కేజ్రీవాల్ రెవెన్యూ సర్వీసులో కొనసాగుతూ పరివర్తన్ సంస్థను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని ప్రజలకు పన్నులు, విద్యుత్తు, ఆహార పంపిణీ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. మార్పు చిన్న విషయాలతోనే ప్రారంభమవుతుందని కేజ్రీవాల్ నమ్ముతుంటారు. ఈ క్రమంలోనే 2008లో ఢిల్లీ నకిలీ రేషన్ కార్డు కుంభకోణాన్ని వెలికి తీసింది.2013లో ఆప్ సర్కార్2012 నవంబరు 26న ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ వేదికగా స్థాపించిన కేజ్రీ 2013 డిసెంబరు 4న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం షీలా దీక్షిత్ పై 25, 864 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. అప్పటికే మూడోసారి ముఖ్యమంత్రిగా పదవిలో ఉన్న షీలా దీక్షిత్ ను చిత్తుగా ఓడించారు. 2013లో తొలిసారిగా పోటీ చేసిన ఆప్ మొత్తం 70 స్థానాలకు పోటీ చేసి 28 గెలుచుకుంది. దీంతో రెండో అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. కాంగ్రెస్ షరతులతో కూడిన మద్దతుతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. సీఎం పీఠానికి కేజ్రీవాల్ రాజీనామాఢిల్లీ సీఎంగా డిసెంబరు 28, 2013న ప్రమాణస్వీకారం చేసిన కేజ్రీ 49 రోజులు అధికారంలో కొనసాగారు. మరోవైపు జన్ లోక్పాల్ బిల్లుకు ఢిల్లీ శాసనసభలో ఆమోదం లభించలేదు. దీంతో కేజ్రీ 49 రోజుల ప్రభుత్వాన్ని రద్దు చేసి 2014 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగారు.2015 అసెంబ్లీ ఎన్నికలు70 స్థానాలకు గానూ 67 స్థానాల్లో అనూహ్య విజయం సాధించింది ఆప్. ఈ క్రమంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రిగా మరోసారి ఎన్నికయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు2020లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా 70 స్థానాల్లో పోటీ చేసి 62 స్థానాలను ఒడిసిపట్టింది. దీంతో కేజ్రీవాల్ మరోసారి, ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.

### అంబేద్కర్ వారసుడిగా కేజ్రీవాల్..

గతంలోనూ ఎన్నోసార్లు తాను అంబేద్కర్ కు వారసుడినని, తనకు ఆయనే దైవం అని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. ఈ మేరకు అంబేద్కరిజాన్ని అనుసరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఢిల్లీ నగర వీధుల్లో మోహల్ల క్లినిక్స్ పేరిట ప్రాథమికంగా డాక్టర్ కన్సల్టేషన్, వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నారు. మరోవైపు దేశ రాజధానిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యారంగాన్ని కార్పోరేట్ రంగాలకు ధీటుగా బలోపేతం చేయడంలో కేజ్రీ సక్సెస్ అయ్యారు. మరోవైపు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, కరెంట్ ఛార్జీల సరళీకరణ లాంటి ఎన్నో అంశాలను ఢిల్లీ ప్రభుత్వం చేపట్టి జాతీయ స్థాయిలో సామాజిక మార్పులకు శ్రీకారం చుట్టింది.

### ఐపీఎస్ నుంచి ముఖ్యమంత్రి కొరకు ఆర్ఎస్పీ..

1995 సివిల్ సర్వీసెస్ బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి బీవీఎస్సీ చేశారు. అనంతరం ఎంవీఎస్సీ - పశువైద్య శాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు. అనంతరం హార్వర్డ్ వర్సిటీ నుంచి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో మరో మాస్టర్స్ డిగ్రీని ఒడిసిపట్టారు.

### సోషల్ వెల్ఫేర్ విద్యార్థులకు ఆర్ఎస్పీ గురువు..

తెలంగాణ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలకు పెద్ద దిక్కుగా నిలిచిన సీనియర్ పోలీస్ ఉన్నతాధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కీలకమైన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ (టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్), తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ(టీటీడబ్ల్యూఆర్ఈఐఎస్) కార్యదర్శిగా 2012లో బాధ్యతలు చేపట్టి 2021 జూలై 19 వరకు నిర్విరామంగా కృషి చేసి లక్షలాది విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటను వేయడంలో సఫలీకృతమయ్యారు.
ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ (ఈఎంఆర్ఎస్ఎస్) కార్యదర్శిగా, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌గా, తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామక బోర్డు (టీఆర్ఈఐఆర్‌బీ) చైర్మన్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు.

### ఆర్ఎస్పీ గుండెచప్పుడు స్వేరోస్

గురుకుల విద్యాలయాల్లో చదివిన పూర్వ విద్యార్థులతో 'స్వేరో' సంస్థను ఏర్పాటు చేశారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. వారు ఇచ్చిన విరాళాలతోనే విద్యార్థుల శ్రేయస్సుకు ఖర్చు పెట్టారు. స్వేరోస్ సభ్యత్వం తీసుకున్నవారు 'స్వేరో' సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలనే నియమ నిబంధనల మేరకు సంస్థ విజయపథంలో దూసుకెళ్తోంది.

### పోలీస్ మైలురాళ్లు..

కరీంనగర్ ఎస్పీ (2001 నుంచి 2004)
అనంతపూర్ జిల్లా ఎస్పీ
గ్రేహౌండ్స్ ఐజీ
హైదరాబాద్ - డీసీపీ (క్రైమ్),
హైదరాబాద్ జాయింట్ సీపీ - (స్పెషల్ బ్రాంచ్)
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 2020 జూన్ లో ఐజీ నుంచి అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా పదోన్నతి పొందారు. మొత్తంగా 26 ఏళ్లు ఉన్నత పోలీస్ అధికారిగా పనిచేసి 19 జులై 2021న స్వచ్ఛంద పదవీ విరమణ కోరుతూ తెలంగాణ ప్రభుత్వానికి దరఖాస్తు చేయగా, 20న ఆమోదం పొందింది.

### బహుజన్ సమాజ్ వాదీలోకి ఎంట్రీ..

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 8 ఆగస్ట్ 2021లో బహుజన్ సమాజ్ వాదీ పార్టీలో చేరిపోయారు. ఇటీవలే ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్ కుమారి, యూపీ మాజీ ముఖ్యమంత్రి మాయవతి హైదరాబాద్ తరలివచ్చారు. ఈ మేరకు సరూర్ నగర్ లో జరిగిన బీఎస్పీ భారీ బహిరంగ సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. తమ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే ఆర్ఎస్పీని సీఎం చేస్తానని మాటిచ్చారు. దీంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకెత్తుతోంది. ఈ మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ రెట్టింపు బలంతో అధికారమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే అధికార బీఆర్ఎస్ , కేంద్రంలోని బీజేపీపై నిప్పులు చెరుగుతున్నారు. ఎలాగైనా తెలంగాణలో గజరాజుల రాజ్యాన్ని తీసుకురావాలని నిరంతరం శ్రమిస్తున్నారు. బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల అండతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పరితపిస్తున్నారు.

### సిర్పూర్ బరిలో ఆర్ఎస్పీ..

బహుజన వాదాన్ని ఎత్తుకుని అధికార బీఆర్ఎస్ పార్టీని ఢీ కొడుతున్న బీఎస్పీ తెలంగాణ ప్రెసిడెంట్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(జనరల్) నుంచి బరిలోకి దిగుతున్నారు. బీఆర్ఎస్ నుంచి కోనేరు కోనప్ప (కమ్మ) బలమైన అభ్యర్థి ఎమ్మెల్యేగా ఉన్నారు.

ఈసారి కోనప్పతో ఆర్ఎస్పీ తలపడనుండటం ఉత్కంఠ రేపుతోంది. ప్రస్తుత ఎమ్మెల్యే కోనప్ప 2014లో బీఎస్పీ ఏనుగు గుర్తుపై పోటీ చేసి గెలిచారు. అనంతరం రాజకీయ పరిణామాల మేరకు అధికార పార్టీలోకి వెళ్లిపోయారు. దీంతో ప్రవీణ్ ?కుమార్ సిర్పూర్ నియోజకవర్గంపై గురిపెట్టారు. సిర్పూర్ లో 90 శాతానికిపైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓట్లపైనే మాజీ పోలీస్ బాస్ ఆశలు పెట్టుకున్నారు.

### ఏనుగు మీదెక్కనున్న గజరాజు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్..

సిర్పూర్ లో 2,22,973 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 2.10 లక్షలకుపైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఓటర్లే ఉండటం బీఎస్పీకి లాభం చేకూర్చనుంది. బీఆర్ఎస్ పై దళితులు, ఆదివాసీలు, బీసీలు, మైనారిటీల పక్షాన ఆర్ఎస్పీ నిప్పులు చెరుగుతున్నారు.

### అసైన్డ్ భూముల యవ్వారంపై బీఎస్పీ ఫైర్..

గత ప్రభుత్వాల హయాంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్? భూములను అభివృద్ధి పనుల పేరు పెట్టి ప్రభుత్వమే బలవంతంగా లాక్కోవడంపై బీఎస్పీ మండిపడుతోంది. మరోవైపు పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం సహా నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయంపైనా అధికార పార్టీని కడిగిపారేస్తున్నారు.

### సిర్పూర్ నుంచి బీఎస్పీ సీఎం అభ్యర్థి..

గతంలో గురుకులాల కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్ ఏర్పాటు చేసిన స్వేరోస్ బృందం ఈపాటికే సిర్పూర్‌లో దిగింది. ఈ మేరకు ప్రచార పర్వం ప్రారంభించింది.

అయితే రాష్ట్రంలోనే బీఎస్పీ గెలిచే తొలి స్థానం సిర్పూర్ నియోజకవర్గమే. ఇంకోవైపు బీఎస్పీ ప్రభుత్వం వస్తే సిర్పూర్ రాత మారనుంది. ఎందుకంటే ఇక్కడ్నుంచే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రాతినిథ్యం వహించనున్నారు.

# తుది ఓటర్ జాబితా విడుదల

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి** జిల్లాలో తుది ఓటర్ల జాబితా విడుదల చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లాలో మంథని, రామగుండం, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తుది ఓటరు జాబితా విడుదల చేశామని, జిల్లా వ్యాప్తంగా 3 లక్షల 45 వేల 829 మంది పురుషులు, 3 లక్షల 48 వేల 729 మంది మహిళలు, 54 ఇతర జెండర్, మొత్తం 6 లక్షల 94 వేల 612 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో లక్షా 23 వేల 768 మంది పురుషులు, లక్షా 25 వేల 555 మంది మహిళలు, 9 ఇతర జెండర్, మొత్తం 2 లక్షల 49 వేల 332 మంది ఓటర్లు, రామగుం డం నియోజకవర్గం పరిధిలో లక్షా 8 వేల 233 మంది పురుషులు, లక్షా 6 వేల 716 మంది మహిళలు, 25 ఇతర జెండర్, మొత్తం 2 లక్షల 14 వేల 974 మంది ఓటర్లు, మంథని నియోజకవర్గం పరిధిలో లక్షా 13 వేల 828 మంది పురుషులు, లక్షా 16 వేల 458 మంది మహిళలు, 20 ఇతర జెండర్, మొత్తం 2 లక్షల 30 వేల 306 మంది ఓటర్లు తుది జాబితాలో ఉన్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పట్టణాల్లో,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

**- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**సూర్యాపేట** కోదాడ పట్టణాని సర్వాంగ సుందరంగా మారుస్తా అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. కోదాడ పట్టణంలోని 35,14, 18 వార్డులో కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. అనంతరం 100 కె.వి ట్రాన్సారంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల,పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.పట్టణాల్లో,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా అని ఆయన తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు.

# అద్దె భవనంలో ఉన్న లైబ్రరీకి సొంత భవనం ఏర్పాటు చేయాలి..

**బద్వేలు** బద్వేల్ పట్టణంలో అద్దె భవనంలో ఉన్న లైబ్రరీకి సొంత భవనం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ..... బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి లైబ్రరీ అద్దె భవనంలో నడుస్తుందని లైబ్రరీకి వెళ్లేటువంటి ప్రజలకు సరైనటువంటి సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అందుకు బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ స్థలాలు అధికంగా ఉన్నాయి అందులో లైబ్రరీకి సొంత స్థలం కేటాయించి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆ లైబ్రరీలో గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ ఫోర్ ఎస్సై కానిస్టేబుల్ లాంటి పుస్తకాలను లైబ్రరీలో ప్రభుత్వం వారు ఏర్పాటు చేసి గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు ఇప్పటికే చాలామంది నిరుద్యోగ యువతీ యువకులు పుస్తకాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి పనికొచ్చే పుస్తకాలను అందుబాటులో పెట్టాలని అలాగే పట్టణంలో చదువుకున్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు రిటైర్డ్ ఉద్యోగస్తులు అధికంగా ఉన్నారని వారు లైబ్రరీకి వెళ్లాలంటే ఇబ్బంది కరంగా ఉందని ప్రభుత్వం వారు సొంత స్థలం కేటాయించి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడం జరిగిందిస్థానిక శాసనసభ్యులు డాక్టర్ దాసరి సుధా మాట్లాడుతూ సంబంధిత అధికారులతో చర్చించి ప్రజలకు అనువైన ప్రదేశంలో అన్ని వసతులతో కూడిన డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ గోపాలస్వామి తదితరులు ఉన్నారు

# విద్యార్థులకు విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలి

**కౌతాళం** విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు పౌష్టిక ఆహారం మెను అందిం చాలని ఎంపీడీవో సుబ్బరాజు, తహసిల్దార్ రామేశ్వర్ రెడ్డి ,సెక్రెటరీ యోగీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారంమండల పరిధిలోని తోవి గ్రామ పంచాయతీ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీలు చేశారు., ఉపాధ్యాయుల రిజిస్టర్లు బుక్కులను పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బసప్ప మరియు టీచర్లను పాఠశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పదార్థములను పరిశీలించిరు.

# శ్రీ "ధర" నీకు మహారాజ యోగం..?



మంథని( ప్రశ్న న్యూస్ ) ఇటీవల ఒక స్వతంత్ర సంస్థ జరిపిన సర్వే ప్రకారం మంథని నియోజకవర్గంలో పాలు దఫాలుగా పర్యటించి పలు ప్రాంతాల్లో సేకరించిన అభిప్రాయాల ప్రకారం ప్రస్తుత మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు మరోసారి మంథని నియోజక వర్గం శాసనసభ స్థానం నుంచి గెల్వొందే అవకాశాలు మెండుగా ఉన్నట్లు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా తూర్పు మండలాల్లో అపారమైన మెజారిటీ వచ్చే అవకాశాలు ఉన్నట్లు ఆ సర్వే వివరాలు ఉన్నాయి శ్రీధర్ బాబు ఉన్నతమైన వ్యక్తిత్వం పై కూడా ఓటర్లు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. అసలు శ్రీధర్ బాబు వ్యూహం ఏదైనా నియోజక వర్గం వ్యాప్తంగా అందిన సమాచారం ప్రకారం అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్కు అనుకూలంగా ఉండడంతో మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు తిరిగి గెలుపొంది ఉన్నతమైన స్థానంలో ఉంటూ మంథని "దశ దిశ" మార్చే ప్రణాళికలో ఉన్నట్లు తెలుస్తోంది.శ్రీధర్ బాబుకే విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ఇటీవల మంచిర్యాల నుంచి వచ్చి సర్వే చేసిన సంస్థ మాకు అందించిన సమాచారం ప్రకారం స్పష్టంగా తెలుస్తోంది.

# దోపిడీకి గురైన ప్రజాధనాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తిరిగి ప్రజలకు పంచుతాం

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ యాదవ్**

**-ఏంఎ నగర్,స్థాలిన్ నగర్ గడప గడపకు రఘున్న ప్రచారం**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) ఎన్నికల వచ్చాయని నియోజకవర్గంల్లోకి బీజేపీ, బీఆర్ఎస్ మాయగాళ్లు వచ్చి మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తారని వారితో జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. గురువారం గడపగడపకు రఘున్న కార్యక్రమం పాదయాత్రలో భాగంగా మియాపూర్ డివిజన్ ఏంఎ నగర్,స్టాలీన్ నగర్ కాలనీ లల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ గడపగడపకు ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ళు, రైతులకు రుణమాఫీ ఇవ్వలేకపోతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, పేదలకు ఇళు ,,పింఛన్లు అందజేసిందన్నారు.కాళేశ్వరం పేరుమీద ముఖ్యమంత్రి కేసీఆర్ వందల కోట్లు అప్పులు చేసి దోపిడీ చేస్తున్నారన్నారు. దోపిడీకి గురైన ప్రజాధనాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తిరిగి ప్రజకు పంచుతామన్నారు.రాష్ట్రం దోపిడీకి గురికాకుండా ఉండాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో మనమే గెలుస్తామన్నారు. ఈ గెలుపే రాష్ట్ర వ్యాప్తంగా జరగాలన్నారు.సీఎం కెసిఆర్ ఇప్పటికే 5 లక్షల కోట్ల అప్పు చేశారని, రాష్ట్ర వనరులు ఎటుపోతున్నాయో తెలియదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలను ప్రతి డివిజన్,కాలనీ,బస్తీ లల్లో విస్తృతంగా ప్రతి ఓటరు వద్దకు తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ల ఆత్మగౌరవ సభ ను జయప్రదం చేయండి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ముదిరాజ్ ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 8 న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే ముదిరాజ్ ల ఆత్మ గౌరవ సభ ను జయప్రదం చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, నిజాంపేట జడ్పిటిసి సభ్యులు పంజా విజయ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ ఆంజనేయులు లు కోరారు.గురువారం ఆత్మ గౌరవ సభ కు సంబంధించిన వాల్ పోస్టర్ ను మెదక్ పట్టణంలోని టిఎన్జీఓ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా జరిగే సభకు మెదక్ జిల్లా నుంచి వేలాదిగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో జనాభా ప్రాతిపాదికన ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించినప్పటికీ ముదిరాజ్ లకు ఏ ఒక్కసీటుకేటాయించకపోవడందౌర్భాగ్యమన్నారు.పోరాడి మన హక్కుగా వచ్చే రాజ్యాధికార వాటా ను సాదించుకుందామన్నారు. ముదిరాజ్ లకు రాజ్యాధికారం రావాలంటే పవర్ ఉండాలన్నారు.ముదిరాజ్ బిడ్డలు తమ ఇళ్లకు తాళాలు వేసి ఆత్మగౌరవ సభకు ఇంటిల్లిపాది తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బండ నరేందర్,బీమరి శ్రీనివాస్,సున్నం నరేష్,చింతల రవీందం్,తలారి సంతోష్,లచ్చయా ,శివరాజ్, విజయ్,భిక్షపతి ,కార్తిక్,శ్రీకాంత్,శ్రీనివాస్,చింతల రమేష్, మన్నే, శ్రీను, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## చూపరులను ఆకట్టుకున్న భరతనాట్య నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) మాదాపూర్ లోని శిల్పారామం లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్ ఉత్సవ్ లో చేనేత హస్తకళా ఉత్పత్తులను మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి కొనుగోలు చేస్తున్నారు.చేనేత చీరలు,డ్రెస్ మెటీరియల్స్,చెప్పులు,చెక్క బొమ్మలు,పప్పెట్ బొమ్మలు, రెడీమేడ్ కుచ్ వర్క్ బ్లౌజ్ లు , బేడీషీట్స్,పూసలు అద్దాలు జ్యువలరీ మరెన్నో ఆకట్టుకుంటున్నవి.గురువారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా జంట యోగిని కార్నేర్కర్ శిష్య బృందం చే కథక్ నృత్య ప్రదర్శన చూపరులను ఎంతగానో అలరించింది. గణేష్ వందన, రామ శ్లోక, కృష్ణ రాస్, క్రిష్ వందన,తరణ,రాధా కృష్ణ హెూరి,కృష్ణ భజన,గర్భ నృత్యం మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగ్ బిల్లులు,వేతనాలు పెంచాలని,

**ఈనెల 6వ తేదీ నుంచి**

**ప్రారంభం కానున్న మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ కు**

**అదనపు బడ్జెట్ కేటాయించాలని సీఐటీయూ డిమాండ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు గత 9 నెలలుగా పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనాలను ,మెనూ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నెలల తరబడి బకాయిలు ఉన్న వాటిని చెల్లించకుండా ఆరవ తేదీ నుండి అదనంగా బ్రేక్ ఫాస్ట్ పెట్టాలని మధ్యాహ్న భోజనం కార్మికుల పై అధిక భారం మోపేందుకు చూస్తోందన్నారు.ఇప్పటికే పెండింగ్ బిల్లులు, వేతనాలు రాకపోవడం తో షావుకారు ల దగ్గర అప్పులు చేశారన్నారు.ముందు ఉన్న పెండింగ్ డబ్బులు చెల్లించకుండా ఇప్పుడు ఎలాంటి అదనపు బడ్జెట్ కేటాయించకుండా బ్రేక్ ఫాస్ట్ పెట్టమని చెప్పడం దుర్మార్గమని ఆమె అన్నారు.అదనపు బడ్జెట్ అయిన కేటాయించాలి ,లేదా టిఫిన్స్ కు అవసరం అయిన మెటీరియల్స్ ఐన ప్రభుత్వం సరఫరా చేయాలనీ ఆమె కోరారు.ఎలాంటి డబ్బులు లేకుండా విద్యార్థి టిఫిన్స్ పెట్టడం సాధ్యం కాదని ఆమె అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి 06-10-2023 శుక్రవారం రోజు కండ్లకోయ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కె వి ఏ,కె వి రెడ్డి నగర్. ఫీడర్ పై ఉన్న చెట్టుకొమ్మలు తొలగింపు కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుంది ఉదయం 10 బీ00గంటల నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు ఏ ఇ వెంకట్ గౌడ్ తెలిపారు 1)బిగ్ బాస్కెట్,2)మేడ్చల్ హైవే 3)ఇండియన్ పెట్రోల్ పుంపు ..సంబంధిత కాలనీలకు కరెంటు నిలిపివేయబడుతుంది,అన్ని తెలిపారు వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# శ్రీ లక్ష్మినారాయణ స్వామి ఆలయ నూతన చైర్మెన్,ధర్మకర్తల ప్రమాణస్వీకారం..

**కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి..**



మేడ్చల్(ప్రశ్న న్యూస్)రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు.గురువారం గుండ్లపోచంపల్లిలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ కమిటి ప్రమాణస్వీకారం కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈఓ కృష్ణమాచారి ఆలయ నూతన చైర్మన్ గా దానమ్మగారి కృష్ణారెడ్డి, ధర్మకర్తలు గా మధుసూదన్ రెడ్డి,ప్రదీప్ వర్మ, మధు ముదిరాజ్,డప్పు ప్రమీల లను ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతన చైర్మెన్,దర్మకర్తలకు మంత్రి మల్లారెడ్డి శు భాకాంక్షలు తెలిపారు.సీఎం కేసీఆర్ కేవలం ప్రజాసేవకుడే కాదని,దైవ సేవకుడిగా సైతం సేవలందిస్తున్నారని కొనియాడారు.యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని మహా దివ్యక్షేత్రంగా పునర్నిర్మించామని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ కృషితో రాష్టలోని దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.తిరుపతి తరహాలో యాదాద్రి ఆలయం అభివృద్ధి జరిగిందని,ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ఎంతో గొప్పదన్నారు.గుండ్లపోచంపల్లిలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం 400 సంవత్సరాల చరిత్ర కలిగిన అక్కన మదన్న కాలం నాటి దేవాలయం అని ఈ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి మల్లారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్,గుండ్లపోచంపల్లి చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ,వైస్ చైర్మన్ ప్రభాకర్,మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి,దొడ్ల మల్లికార్జున్,అమరం హేమంత్ రెడ్డి,భేరి బాలరాజు,చింత పెంటయ్య,కో అప్షన్ సభ్యుడు దేవేందర్,మున్సిపల్ కమిషనర్ రాములు,నాయకులు జనార్దన్ రెడ్డి,యాదగిరి గౌడ్,సత్తిరెడ్డి,డప్పు మహేష్,సురేష్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతా:దామన్నగారి కృష్ణారెడ్డి

గుండ్లపోచంపల్లిలో అక్కన్న మాదన్నల కాలం నాటి పూరతమైన,ఎంతో చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయ చైర్మెన్ గా భాద్యతలు స్వీకరించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని దామన్నగారి కృష్ణారెడ్డి అన్నారు.ఎంతో పేరుప్రఖ్యాతలు ఉన్న ఆలయానికి సేవ చేసుకునే భాగ్యం దక్కడం ఆనందంగా ఉందన్నారు.ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచి భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు నిరంతరం పాటు పడతామని తెలిపారు.

# జిల్లా కురుమ సంఘం ఎన్నికలు జరపండి

**జిల్లా ప్రధాన కార్యదర్శి కచ్చు హరీష్**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా కురుమ సంఘం రెండేండ్ల పదవి కాలం పూర్తయిందని తిరిగి ఎన్నికలను నిర్వహించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కచ్చు హరీష్ కోరారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాల జిల్లా కురుమ సంఘం ఎన్నికలు జరిగి రెండేండ్ల పదవి కాలం పూర్తయ్యిందన్నారు. జరగబోయే ఎన్నికలలో ఎందరో ఆశావహులు పోటీచేయడానికి ఆసక్తితో ఉన్నారన్నారు. ప్రస్తుత జిల్లా కార్యవర్గం చేసిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని కొత్తగా ఎన్నికయ్యే జిల్లా కురుమ సంఘం నూతన కార్యవర్గం జిల్లాలోని కురుమల అభివృద్ధికి కృషిచేసే అవకాశం ఉంటుందని హరీష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వెంటనే జిల్లా కురుమ సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర కార్యవర్గం చొరవ తీసుకోవాలని కచ్చు హరీష్ కోరారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**- సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ నాగేందర్ యాదవ్**

**- నిరంతరం ప్రజల్లోనే ఉంటా**

**- ప్రజల సమస్యలే నా మొదటి ప్రాధాన్యం**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 180 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన. ఓల్డ్ లింగంపల్లి విలేజ్, గోపినగర్,నెహ్రూ నగర్, సుదర్శన్ నగర్, ఇందిరా నగర్ కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ అరేఖపూడి గాంధీ తో కలిసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, బీఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్షుచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ అధికారులు ఈఈ శ్రీనివాస్, ఏఈ సునీల్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, డివిజన్ లోగల సీనియర్ నాయకులు, బస్తి కమిటీ మెంబర్స్, బూత్ కమిటీ మెంబర్స్, కాలనీ అసోసియేషన్ సంఘ ప్రతినిధులు, మహిళాలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయి

**- ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.హైదర్ నగర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 7 లక్షలతో ఏర్పాటు చేసిన 64 సీసీ కెమెరాలను సీఐ వెంకటేష్, ఎస్ఐ మౌనిక, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎంటి హిల్స్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీ వాసులు ముందుకు రావడం సంతోషకరమన్నారు.కాలనీ లలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయని, సీసీ కెమెరాల ఏర్పాటుకు చొరవ తీసుకోవడం చాల గొప్ప విషయమని,శాంతి భద్రతలు కాపాడటానికి పోలీసులు ఎంతగానో కృషి చేస్తున్నారని,సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారంతో అవగాహన కలిపిస్తున్నారని,ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని, సీసీ కెమెరాలతో ఎన్నో కేసుల్లో పరిష్కారం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే





రాయికల్ (ప్రశ్న న్యూస్) రాయికల్ మండలం భూపతిపూర్, తాట్ల వాయి గ్రామాల్లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు అందజేసే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో ప్రారంభించి,గ్రామాల్లో కెసిఆర్ స్పోర్ట్స్ కిట్లను క్రీడాకారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

### భూపతి పూర్ గ్రామంలో

హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ , ప్రైమరీ స్కూల్లో అదనపు తరగతి గది ప్రారంభోత్సవం, అనంతరం భూపతిపూర్ వీరాపూర్ గ్రామాల మధ్య 2 కోట్ల 80 లక్షలతో బిటి రోడ్డుకు భూమి పూజ చేశారు.

### తాట్లవాయి గ్రామంలో

పిఎసిఎస్ మందుల గోదాం , ప్రాథమిక పాఠశాల లో 10లక్షల తో నూతన తరగతి గది ,రామాలయం వద్ద నూతనంగా నిర్మించిన రామాలయ కళ్యాణ మండపం, యాదవ సంఘ భవనం ప్రారంభోత్సవం చేసి,ఐదు లక్షల తో మంజూరు చేసిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ గౌడ సంగం కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ 3 లక్షల తో భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ కృష్ణకు

## బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన ఎన్.ఎస్.ఆం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువనేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆయన నివాసం వద్ద కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి వెంట వెంకట్రామిరెడ్డి, ప్రభు ఉన్నారు.

## శ్రీశైలంలో శ్రీ ఆది జాంబవ అరుంధతి హిందూ మాదిగ అన్నదాన సత్రం నిర్మాణానికి సన్నాహాలు



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)శ్రీశైలంలో శ్రీ ఆది జాంబవ అరుంధతి హిందూ మాదిగ అన్నదాన సత్రం నిర్మాణ విషయమై సత్ర కమిటీ అధ్యక్షులు జి. సవమ్మ, ఉపాధ్యక్షులు దర్శనపు శ్రీనివాస్, కార్యదర్శి వై. అంకయ్య, ట్రెజరర్ కే . కాశయ్య, సభ్యులు ఎం. రామయ్య, ఎం. గంగయ్య, దేవమ్మ , సాల్మన్, బాలయ్య, విలేకరులు సాల్మన్ రాజు, జే. చిన్న వెంకటేశ్వర్లు సమావేశమయ్యారు. హిందూ మాదిగ సత్రానికి శ్రీశైల దేవస్థానం మల్లమ్మ కన్నీరు ఆలయానికి సమీపంలో ఇప్పటికే 50 సెంట్ల స్థలం మంజూరు చేయడమైనది. ఈ స్థలాన్ని గురువారం కమిటీ సభ్యుల బృందం పరిశీలన చేయడం జరిగింది. ఈ స్థలంలో సత్ర నిర్మాణ పనులు , భూమి పూజ విషయమై అందరూ కలిసి చర్చించడమైనది. ఇంకా మండల పరిధిలోని హిందూ మాదిగ బంధువులందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని తీర్మానించడం అయినది. ఇందులో భాగంగా ఈనెల 20వ తేదీన సున్నిపెంటలో హిందూ మాదిగలందరి సమక్షంలో ఒక సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైనది. సున్నిపెంటలో జరిగే సమావేశం తర్వాత సత్ర నిర్మాణ భూమి పూజ పనులు, వసతి గదుల నిర్మాణానికి విరాళాల సేకరణ వంటి కార్యచరణ అమలు జరగనుంది. భూమి పూజ వేడుకను తెలుగు రాష్ట్ర హిందూ మాదిగలతో పాటు, కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల్లో కూడా విస్తృత ప్రచారం చేయడం జరుగుతుంది . సత్రానికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ ను గూగుల్ పే అకౌంట్ కు అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ మహత్తర కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహృదయ భావంతో, ఉన్నత ఆశయాలతో తరలిరావాలని సత్ర కమిటీ కోరుచున్నది.

## శ్రీశైల క్షేత్రం లో నిత్య అన్నదాన వితరణ కు రూ, లక్ష విరాళం

**దాతకు బాండు అందజేస్తున్న ఆలయ సహాయ కార్యిర్వహణాధికారి**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి, కర్నూల్ వాస్తవ్యులు జస్వంత్ కుమార్ , 1,00,000/-విరాళాన్ని ఆలయ సహాయ కార్యిర్వహణాధికారి మోహన్ కు ఆలయ పర్యవేక్షకులు మధుసూధన్ కు అందజేశారు .దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

## ఐదు శాతం మధ్యంతర భృతి ప్రకటించడం ఆక్షేపనీయం



హిమాయత్ నగర్ (ప్రశ్న న్యూస్) ఫ్రెండ్లీ ప్రభుత్వంలో వేతనజీవులు అలమటిస్తున్నారని, గతంలో కనివిని ఎరగని రీతిలో ఉద్యోగులు నిరాశ నిస్పృహలకు లోనవుచున్నారని హిమాయత్ నగర్ లోని కామ్రేడ్ సత్యనారాయణ రెడ్డి భవన్లో జరిగిని తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గోన్న సభ్యులు తీవ్రగా మండిపడ్డారు. పీఅర్సీ గడువు ముగిసిన మూడు నెలలకు ఆధరబాదరగా కొత్త పీఆర్సీ కమిటీని నియమించి ఏకపక్షంగా ఐదు శాతం మధ్యంతర భృతి ప్రకటించడం ఉద్యోగుల హక్కలను కాలరాయడమేనని మండిపడ్డారు. ఇప్పటికే మూడు డిఏలు పెండింగ్ లో ఉన్నను ఆ ఊసే లేదని, ఈఎచ్ఎస్, సీపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్దరణ వంటి ప్రధాన డిమాండ్ల పై స్పష్టత ఇవ్వక పోవడంతో ఉద్యోగులలో తీవ్ర నైరాష్యం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేసారు.అలాగే తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను రద్దు చేసి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఇక ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి పీ.అర్.సీ కమిటీని నియమించడాన్ని ఆహ్వాన్నిస్తున్నను ఐదు శాతం మధ్యంతర భృతి ప్రకటించడం ఆమోదయోగ్యం కాదని దీనిపై ప్రభుత్వం పునరాలోచించి ఐదు శాతం నుండి 15 -20 శాతానికి పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, అలాగే పెండింగ్ లో ఉన్న మూడు డిఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షులు వీరేష్ బాబు, వర్కింగ్ ప్రసిడెంట్ ఆరోగ్యమ్మ, కార్యదర్శి. జగన్మోహన్ రావ్, రాష్ట్ర కోశాధికారి. శాంత్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## గైరాజర్ లేకుండా పాఠశాలకు హాజరవ్వాలి



కోయిలకొండ (ప్రశ్న న్యూస్) ప్రతి నిత్యం పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు భోధించే పాఠ్యాంశాలను శ్రద్దగా ఆలకించినచో విధ్యార్థుల మేదస్సు ఎంతో ఉత్తేజితమవుతుందని కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బి.రాంమోహన్ అన్నారు. గురువారం నాడు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక



ప్రత్యేక కార్యక్రమంలో గత సెప్టెంబర్ నెలలో గైరాజర్ లేకుండా పాఠశాలకు హాజరైన విధ్యార్థులను అభినందిస్తు వారికి పెన్నులను బహుకరించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతు పిల్లలను గైరాజర్ కాకుండా పాఠశాలకు పంపేందుకు వారి తల్లితండ్రులు ప్రత్యేక చోరవ చూపాలని కోరారు. విధ్యార్థులు ఒకరోజు పాఠశాలకు గైరాజరైనచో ఆ రోజుకు ఎంతో విలువైన పరిజ్ఞాన్నాని కోల్పోయే ఆస్కారముందని అత్యవసర పరిస్థితులు తప్ప తమ పిల్లలను పాఠశాలు పంపేందుకు శ్రద్ద చూపాలని కోరారు. తమ పాఠశాలలో చదివిన పూర్వ విధ్యార్థులు చక్కని జీవితాన్ని అనుభవిస్తున్నారని, విధ్యార్థులకు పాఠ్యాంశాల భోధనలో అత్యంత అనుభవమున్న ఉపాధ్యాయులు అందుభాటులో ఉండడం, అలాగే చదువుపైనే కాక ఆటపాటల యందు ప్రత్యేక శ్రద్ద చూపిస్తు విధ్యార్థులకు సరైన దిశలో ముందడుగు వేసే క్రమంలో సరైన మెలుకువలను భోధించడంతో ఈ పాఠశాలకు చెందిన విధ్యార్థులు నేడు రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా గుర్తింపు పొందడం ఈ గ్రామానికే కాక జిల్లాకే గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, మల్లీకార్జున్, చంద్ర ప్రకాష్ రెడ్డి,కిషన్, వెంకట్రాముడు, సత్యనారాయణ మంగమ్మ తదితరులు పాల్గోన్నారు.

# పేదప్రజల కలలను సాకారం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్

**డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పంపిణి**

**కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి**




కాప్రా (ప్రశ్న న్యూస్) మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ బస్తీలో ఏర్పాటుచేసిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ ముఖ్య అతిథులుగా హాజరై డబల్ బెడ్ రూమ్ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, కలలో కూడా ఊహించిన విధంగా లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు రావడంతో వారి ఆనందానికి అవధులు లేవని వారి ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని భావోద్వేక్తులైనారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇల్లు లేని పేదల కలలను సాకారం చేసే విధంగా నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఉచితంగా నిర్మించి ఇస్తుందని అన్నారు. ఇళ్ల కేటాయింపు విషయంలో కూడా ఎవరి ప్రమేయం లేకుండా నిష్పక్షపాతంగా కంప్యూటరైస్డ్ రాండమైజేషన్ పద్ధతి ద్వారా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ రోజుతో 61884 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాల పంపిణీ పూర్తి అయిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుందని రాష్ట్ర ప్రజలకు ఏం అవసరమో ముఖ్యమంత్రికి తెలుసని ఆ దిశగానే ఇక ముందు కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి రాజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాలను సోషల్ వెల్ఫేర్ వస్తి గృహంగా అభివృద్ధి చేయాలని స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ప్రాధాన్యత కల్పించాలని వినతిపత్రం అందజేశారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు, గోల్లురి అంజయ్య, జిహెచ్ఎంసి అధికారులతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి హరీష్ రావు ధర్పల్లి మండల్ రానున్నారు



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి భూమి పూజ చేయనున్న రాష్ట్ర మంత్రి హరీష్ రావు తేదీ 6 అక్టోబర్ 23 న ధర్పల్లి రానున్నారు.వాటి ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ పర్యవేక్షించారు. ఎమ్మార్వో కార్యాలయం దగ్గరలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడానికిరాష్ట్ర మంత్రి హరీష్ రావ్ రానున్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి శిలాఫలకం ఏర్పాటు కొరకు భూమి పూజ చేయడానికి తేదీ 6 శుక్రువారం అక్టోబర్ 23 నడు వస్తున్నారు.కాబట్టితొందరగా సభ ప్రాంగణం ఏర్పాటు చేస్తున్నారు వాటినీ పరిరక్షించడానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్, జాయింట్ కలెక్టర్ యది రెడ్డి, డిఎంహెచ్వో చూసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, మాజీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఐసీడీసీఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, విడిసి చైర్మన్ అర్గులా రాజేశ్వర్, ఎంపీడీవో లక్ష్మణ్, నజీర్, కొట్టాల పెద్ద రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం శాశ్వతం కాదు.. ప్రత్యర్థులను వేధించొద్దు

**- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**- మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా వెంకయ్యనాయుడు**

**హైదరాబాద్** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సమకాలీన రాజకీయాలపై పలు వ్యాఖ్యలు చేసారు. రాజకీయాల్లో ప్రత్యర్థులు తప్ప శత్రువులు ఉండకూడదని వ్యాఖ్యనించారు. దుర్భాషలాడే నేతలకు ఓటుతో సమాధానం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అక్రమార్జనకు, ప్రత్యర్థులను వేధించడానికి అధికారాన్ని అడ్డుపెట్టుకోరాదని అయన హితవు పలికారు. అధికారం శాశ్వతం కాదని అన్నారు.ఉమ్మడి రాష్ట్ర మాజీ హోంమంత్రి, మాజీ ఎంపీ తూళ్ల దేవేందర్ గౌడ్.. రాజ్యసభ, శాసనసభల్లో చేసిన ప్రసంగాల ఆధారంగా రూపొందించిన పుస్తకాల ఆవిష్కరణ సభ బుధవారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తాజా రాజకీయ పరిణామాలపై స్పందించారు.ద్వేషపూరిత, కుట్రపూరిత రాజకీయాలు వద్దని చెప్పారు. ప్రజాతీర్పును, ప్రతిపక్షాలను గౌరవించాలన్నారు. కొంతమంది నేతలు నోరు విప్పితే దుర్భాషలేనని, కర్త, కర్మ, క్రియ అన్నీ అసభ్య పదాలేనని చెప్పారు.ప్రజాప్రతినిధుల వ్యవహారశైలిని ప్రజలు గమనించి కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఓటు వేయాలని సూచించారు. అసభ్యంగా మాట్లాడేవారికి పోలింగ్ బూత్లో సమాధానం చెప్పాలని పేర్కొన్నారు.తాను, దివంగత జైపాల్రెడ్డి ముఖ్యమంత్రులపై ఎన్ని విమర్శలు చేసినా అవి విషయానికి లోబడే ఉండేవని, ఇప్పుడు ఆ స్థాయి విమర్శలను సహించే పరిస్థితి లేదని విచారం వ్యక్తం చేశారు. సందర్భంగా దేవేందర్ గౌడ్పై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసల వర్షం కురిపించారు.దేవేందర్ గౌడ్ ఆదర్శవంతమైన నాయకుడన్న ఆయన పది శాఖలకు దేవేందర్ గౌడ్ మంత్రిగా పనిచేసినా ఎలాంటి మచ్చ లేకుండా కొనసాగారని అన్నారు.

# కడపలో దారుణం..

**- భార్యాపిల్లలను కాల్చి చంపిన పోలీసు**

**- తరువాత ఆత్మహత్య**

**కడప** కడపలో దారుణం జరిగింది ఒక పోలీసు కానిస్టేబుల్ తన భార్యా పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. నగరంలోని కోఆపరేటివ్ కాలనీలో ఘటన జరిగింది. కడప టూటౌన్ పీఎస్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు, భార్య, ఇద్దరు పిల్లలను తుపాకీతో కాల్చిచంపాడు. ముగ్గురిని చంపి ఆత్మహత్య చేసుకున్నాడు.

## కడప - తాడిపత్రి రహదారి పై రోడ్డు ప్రమాదం

**- యువకుడి మృతి**

**కడప** కడప తాడిపత్రి రహదారిసై రోడ్డు ప్రమాదం జరిగింది. ముద్దనురు మండలం యామారం వద్ద జరిగిన ప్రమాదంలో మోటార్ బైక్ ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బైకు పై ప్రయాణిస్తున్న యువకుడు మృతి చెందాడు. మృతుడు విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వెనున్న సమయంలో ప్రమాదం జరిగింది. ప్రమాదం లో యువకుడు అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుడు ముద్దనురు మండలం ఆరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గంగన్న గా గుర్తించారు. వెనక నుండి ఐచర్ వాహనం ఢీకొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఢీకొన్న వాహనం కోసం గాలిస్తున్నారు.

## శ్రీధర్ బాబు హయాంలోనే అభివృద్ధి జరిగింది....

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్**



**కమాన్ పూర్** రామగిరి మండలం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో శ్రీధర్ బాబు హయాంలోనే అభివృద్ధి జరిగిందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. సెంటినరీ కాలనీ ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ ప్రజా ఆశీర్వాద యాత్రలో పుట్ట మధు మాట్లాడుతూ రామగిరి మండలం ఏమాత్రం అభివృద్ధి జరగలేదని అనడంలో నిజం లేదని తిరుపతి యాదవ్ అన్నారు. రామగిరి మండలం లో జేఎన్టీయూ కళాశాల అన్ని మండలాలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు హార్టికల్చర్ కళాశాల రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం తోపాటు రోడ్లు పాఠశాలలు కట్టించిన ఘనత శ్రీధర్ బాబుకి దక్కిందని అన్నారు. అలాగే ఎందరో నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందని అన్నారు. అధికార పార్టీలో ఉండి జడ్పీ చైర్మన్ స్థాయిలో సింగరేణి ప్రభావిత గ్రామాల రామయ్య పల్లె ఆదివారం పేట రాజాపూర్ లగ్నాపూర్ గ్రామ రైతులకు ఎటువంటి న్యాయం చేశావు బహిరంగ సభకు సిద్ధమా అని సవాల్ విసిరారు. శ్రీధర్ బాబు ఎన్నోమార్లు భూనిర్వాసితుల కోసం అసెంబ్లీలో లేవనెత్తి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని కోరిన ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. మా నాయకుని పై నిందలు వేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట చంద్రయ్య మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ ఎంపీటీసీలు కొప్పుల గణపతి కొట్టే సందీప్ మాజీ ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్ సెంటినరీ కాలనీ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కాటనీ సత్యం నాయకులు కండె పోషం మంథని రవీందర్ ఉడుత శంకర్ నరేష్ యాదవ్ సిద్ధం రామ్ నారాయణ ఓదేలు శ్రీధర్ వీణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**కమాన్ పూర్** మండలకేంద్రంలోని గోకుల్ నగర్ కు చెందిన కొమ్ము పెద్ద గట్టయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం రామగుండం కార్మిక సంఘం నాయకుడు బిఆర్ఎస్ నేత కౌశిక హరి పరామర్శించారు.అలాగే కమాన్ పూర్ మండల బిజెపి పార్టీ శ్రేణులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గట్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జంగిపల్లి అజయ్ ముకిరి రాజు మహావాది రామన్న మచ్చ గిరి రాము మల్లారపు అరుణ్ జంగిపల్లి శ్రీనివాస్ జంగేపల్లి సారయ్య గోపు పర్వతాలు కొమ్ము సారయ్యలు ఉన్నారు.

## సుప్రీంకోర్టుకు మీడియా సంస్థల లేఖ

అంగీకరించడంలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి మీడియా సంస్థలు తీసుకెళ్లాయి. జర్నలిస్టులను కట్టడి చేసేందుకు సోదాల పేరిట ప్రతీకార దాడులకు పాల్పడుతూ కేంద్ర ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించాయి. పాత్రికేయులు చట్టానికి అతీతులని తాము అనుకోవడం లేదని.. అదే సమయంలో పత్రికా స్వేచ్ఛను అడ్డుకుంటే దుష్పరిణామాలు సంభవిస్తాయని తెలిపాయి. పత్రికా స్వేచ్ఛను అడ్డుకుంటే సమాజంలో ప్రజాస్వామ్య పునాదులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని మీడియా సంస్థలు తమ లేఖలో పేర్కొన్నాయి. జర్నలిస్టులుగా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం అని సుప్రీంకోర్టుకు రాసిన లేఖలో ఆయా సంస్థలు పేర్కొన్నాయి.

## మోదీ పర్యటనతో బీజేపీలో మార్పు వచ్చిందా.?

ఓటమి తప్పలేదు. ఇకపోతే తెలంగాణలో పార్టీ బలం అంతంత మాత్రంగానే ఉండి ఎన్ని ప్రయత్నాలు చేసినను ఇక్కడ కూడ ఓటమి తప్పదనే సందేహాలు కమలనాథులను వేదిస్తుండగా, దానికి తోడు పార్టీలో నేతల తీరు ఎవరికి వారే అన్నట్లుగా మారింది.దీంతో ఎన్నికల ముందు పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇక రాష్ట్రంలో మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనుండగా ఇప్పటి వరకు కమలనాథులు అభ్యర్థుల ఎంపిక విషయంలో ఇంకా తుది నిర్ణయానికి రాలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ నేతలు తెలంగాణపై గట్టిగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.అందులో భాగంగానే ఇటీవల ఒకే వారంలో రెండుసార్లు ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి రావడం గమనార్హం. ప్రభుత్వ కార్యకలాపాల దృష్ట్యా రాష్ట్రనికి ఆయన వస్తున్నప్పటికి, పార్టీలోని అంతర్గత విభేధాలను కూడా చక్కదిద్దడంపై దృష్టి కేంద్రీకరించినట్లు సమాచారం. గత ఆదివారం మధ్యాహ్నం మహబూబ్ నగర్ లో నిర్వహించే ప్రజాగర్జన సభలో ప్రధాని పాల్గోన్న మోడీ కేవలం అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి ఎలాంటి ప్రక్క పార్టీలపై ఎలాంటి విమర్శలు చేయకపోవడం గమనార్హం. అయితే ఒకరోజు తేడాతో ఈనెల 3న నిజామాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన మోఢి అధికార బీఅర్ఎస్ అధినేత కేసీఅర్ అవినీతి లక్ష్యంగా తీవ్ర విమర్శలతో ఏకి పారేయడం ఆసక్తికరంగా మారింది. అయితే మోడీ పర్యటన అనంతరం రాష్ట్ర బీజేపీలో ఉత్సాహం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే రాష్ట్రంలో మోడీ పర్యటించిన ప్రతిసారి పార్టీ బలోపేతంపై ఎంతో కొంత దృష్టి సరిస్తునే ఉన్నారు. దీంతో ప్రస్తుతం పార్టీలోని అంతర్గత స్థితిగతులపై నేతలందరికి కీలక సూచనలు ఇచ్చినట్లు సమాచారం. మరి మోడీ వారంలోపు రెండు సార్లు రాష్ట్రానికి రావడంతో పార్టీలో కొత్త ఉత్సాహం ఏ మేరకు పెరుగుతుందో చూడాలి.

## తెలంగాణలో ఏకపక్షంగా ఓట్లు తొలగించలేదు

స్పష్టం చేశారు. జులై తర్వాత దరఖాస్తు చేసుకున్న 2.21 లక్షల యువతకు ఓటు హక్కు కల్పించామన్నారు. 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్న రాజీవ్ కుమార్, 18 – 19 ఏళ్ల యువ మహిళా ఓటర్లు 3.45 లక్షల మంది ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం పోలింగ్ స్టేషన్‌లు 35,356 ఉండగా ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో సగటు ఓటర్ల సంఖ్య 897గా ఉందన్నారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని రాజీవ్ కుమార్ వెల్లడించారు.

### మహిళలు, పురుష ఓటర్లు సమానం

తెలంగాణాలో మహిళలు, పురుష ఓటర్లు సమానంగా ఉన్నారన్నారు. 80 ఏళ్ళు దాటిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభపరిణామని, సమాజంలోని అన్ని వర్గాలను ఓటింగ్‌లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు 35,356 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అభ్యర్థులు ప్రచార ఖర్చును పెంచాలని పార్టీలు కోరినట్లు రాజీవ్ కుమార్ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యామని, ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావంపై కొన్ని పార్టీలు ఆందోళన వెలిబుచ్చాయని తెలిపారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరగొచ్చని కొన్ని పార్టీలు ఆందోళన చెందాయన్నారు.

### ప్రలోభాలపై పోలీసులకు సూచనలు

ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించింది సీఈసీ. సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం కొన్ని నర్మగర్భ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. ప్రలోభాల విషయమై అధికారులను కాస్త గట్టిగానే అప్రమత్తం చేసినట్లు తెలిసింది. దేశంలోనే ఎక్కువగా ఎన్నికల వ్యయం అయ్యే రాష్ట్రాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయన్న ఈసీ బృందం, ఎన్నికల సమయంలో స్వాధీనం చేసుకునే మొత్తం మాత్రం చాలా తక్కువగా ఉంటుందని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఫిర్యాదులు పెద్ద మొత్తంలో వస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో అందుకు అనుగుణంగా డబ్బు, మద్యం, మాదకద్రవ్యాలు, కానుకలు స్వాధీనం చేసుకోవడం లేదని అధికారులను హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఎన్నికలు పూర్తి స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాలంటే ప్రలోభాలను అరికట్టాల్సిన అవసరం ఉందని ఈసీ అభిప్రాయపడింది. అధికారులు కూడా అందుకు అనుగుణంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశంలో క్రమంగా ఎన్నికల హింస తగ్గుతోందని, ఇదే సమయంలో ప్రలోభాలు పెరుగుతున్నాయని, హింస తగ్గేందుకు డబ్బు, మద్యం పంపిణీ కూడా ఒక కారణమని అధికారుల సమీక్షలో వ్యాఖ్యానించినట్లు సమాచారం.

## మళ్లీ రిమాండ్ పొడిగింపు

రోజుల రిమాండ్‌ను విధించింది న్యాయస్థానం. అంటే ఈనెల 19 వరకు చంద్రబాబు జైల్‌లో ఉండాల్సిందేనని న్యాయస్థానం వెల్లడించింది. అయితే ఇప్పటికే రెండు సార్లు చంద్రబాబు రిమాండ్‌ను ఏసీబీ న్యాయస్థానం పొడిగించిన సంగతి తెలిసిందే. మొదట న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించగా ఆ గడువు ముగిశాక మరో రెండు రోజుల పాటు పొడిగించింది. ఆ గడువు కూడా సెప్టెంబర్ 24తో ముగియగా మళ్లీ 11 రోజులు అంటే అక్టోబర్ 5 వరకు రిమాండ్ పొడిగించింది. ఆ గడువు కూడా గురువారంతో ముగియగా ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం మరో 14 రోజుల పాటు రిమాండ్‌ను పొడిగిస్తూ తీర్పునిచ్చింది. దీంతో ముచ్చటగా మూడోసారి కూడా రిమాండ్ పొడిగించినట్టయింది.ఇదిలా ఉంటే చంద్రబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లు కూడా వాయిదా పడుతూ వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా చంద్రబాబు వేసిన పిటిషన్లపై విచారణ జరుగుతుండగా పోటాపోటీగా వాదనలు వినిపిస్తున్నారు ఇరువైపులా న్యాయవాదులు. కాగా గురువారం కూడా వాదనలు విన్న న్యాయస్థానం ఈ పిటిషన్లపై విచారణను నేటికి వాయిదా వేసింది. నేడు మధ్యాహ్నం ఇరుపక్షాల వాదనలు వింటామని న్యాయస్థానం తెలిపింది. మరోవైపు ఫైబర్ నెట్ స్కాం కేసులో బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఈ పిటిషన్ విషయంలో ఇరువైపులా న్యాయవాదులు పోటాపోటీగా వాదనలు వినిపించాచారు. ఇరు వర్గాల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసింది.

## ప్రచారంలో దూసుకెళ్తున్న కేటీఆర్

పనులను ప్రజలకు చెబుతున్నారు. తండ్రి కేసీఆర్ లాగానే ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలు చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీపై విమర్శలు చేస్తున్నారు. తాజాగా గురువారం కేటీఆర్ రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పర్యటించారు. రైతు ఆదాయం డబుల్ కావాలంటే నోటి మాటలతో సాధ్యం కాదని ప్రధాని నరేంద్ర మోడీని ఉద్దేశించి మాట్లాడారు.ఆయన రంగారెడ్డి జిల్లా రావిర్యాల వద్ద దేశంలోనే అత్యాధునిక, ఆటోమేషన్ ప్రాసెసింగ్ టెక్నాలజీతో నిర్మించిన విజయ మెగా డెయిరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఐదు విప్లవాలు మీ కళ్ల ముందే ఆవిష్కృతమవుతున్నాయని మంత్రి కేటీఆర్ చెప్పారు. 2014లో కేవలం 68 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం ఉత్పత్తి అయ్యేదని ఇప్పుడు మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ ప్రచారంతో దూసుకెళ్తుంటే ప్రతిపక్షాలు ఇంకా తమ ప్రచారాన్ని మొదలు పెట్టలేదు. బీజేపీ తరఫున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహబూబ్ నగర్, నిజామాబాద్ లో పర్యటించారు. తెలంగాణకు పసుపు బోర్డు, గిరిజన యూనివర్శిటీని ప్రకటించారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తూనే ఉంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించలేదు. త్వరలో ఈ రెండు పార్టీలు తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నాయి. అటు బీఎస్పీ కూడా మొదటి జాబితా విడుదల చేసింది.

## సివిల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించిన వినోద్ ను సన్మానించిన మాల సంఘం నాయకులు

**చొప్పదండి** కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలో తల్లా వినోద్ కుమార్ సివిల్ కానిస్టేబుల్ గా సెలక్ట్ అయిన తాళ్ళ వినోద్ ను వారి తండ్రి తాళ్ళ నర్సయ్యను గురు వారం గంగాధర మాల సంఘం అధ్వర్యంలో షాలువ కప్పి సన్మానం చేశారు.

ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ తాళ్ళ నర్సయ్య పేదరికంతో వృత్తి రీత్యా జీవనోపాధి కొరకు ఆటో నడుపుతూ తన పిల్లలను ఉన్నత స్థాయిలో ఉంచాలని నిరంతరం తాపత్రయ పడుతూ విద్యాబ్యాసం చేపించాడని తల్లి తండ్రుల ఆశయాలను ఆచరణలో పెట్టుకొని తాళ్ళ వినోద్ పట్టుదల కృషితో పోలీసు ఇంటర్వ్యూలో ఉద్యోగం సాధించి సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగం పొందాడని తెలిపారు. తాళ్ళ వినోద్ ను వారి కుటుంబ సభ్యులను మాల సంఘం ఆధ్వర్యంలో అభినందించారు.

## బండారుకు ఘనస్వాగతం

**అనకాపల్లి** టిడిపి నేత మాజీ మంత్రి బండారు సత్యనా రాయణమూర్తికి అనకాపల్లి పరవాడలో ఘన స్వాగ తం లభించింది.పరవాడలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళుల ర్పించారు బండారు సత్యనారా యణ. తన స్వగ్రామమైన వెన్నెల పాలెం లో బండారు ఇంటి వద్ద సంబరాలు చేశారు.మంత్రి రోజా పై చేసిన అనుచి త వ్యాఖ్యలపై గుంటూరు జిల్లా నగర పాలెం పోలీసులు సత్యనారాయణ మూర్తి అరెస్ట్ చేసి నగర పాలెం తర లించిన కోర్టు ముందు హజరు పరిచారు. బెయిల్ పై బండారు విడు దల అయిన తర్వాత తన స్వగ్రామం వెన్నెల పాలెం బండారు సత్యనారా యణ వెళ్ళారు.తమ నాయకుడు బెయిల్ పై విడుదలైన తరుణంలో పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద పూల మాలలతో ఘన స్వాగతం పలికారు.

## ఎమ్మెల్యే పైళ్లను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేతలు

**యాదాద్రి** యాదాద్రి భువనగిరి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ని కాంగ్రెస్ శ్రేణులు ఎక్కడికక్కడ అడ్డుకుని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నిలదీస్తున్నారు. తాజాగా.. పోచంపల్లి మండలం, పెద్ద రావులపల్లి గ్రామంలో.. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిని.. గ్రామ ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన దళిత బంధు, బీసీ బందు లో అక్రమాలు జరిగాయని.. అర్హులను కాదని.. అనర్హులైన ఃఖీీా పార్టీ నాయకులకు ఇచ్చారంటూ మండిపడ్డారు. ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డిని ఒక్కసారిగా గ్రామ ప్రజలంతా చుట్టుముట్టి నిలదీయడంతో.. వారికి సమాధానం చెప్పలేక అక్కడ్నుంచి పోలీసుల సహాయంతో బైటపడ్డారు. దీంతో.. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరల పంపిణి

**– ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డి**



**నాగర్ కర్నూల్** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బతుకమ్మ చీరల పంపిణి చేస్తుందని ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గంలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ నాయకులు నాగరాజు అధ్యక్షతన అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తు యువత క్రీడలో రాణించేందుకు కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయటం జరిగింది. రాబోయే రోజుల్లో యువత క్రీడలో రాణించి జిల్లాకు రాష్టానికి మంచి పేరు తేవాలని సూచించారు. దసరా పండుగ కనుక మహిళలందరికీ బతుకమ్మ చీరల పంపిణి చేపట్టినట్లు తెలిపారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ భవనా లేక ఇన్ని రోజులు అద్దె భవనం లో కొనసాగాయి. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక. నూతన తాహశీల్దార్ కార్యాలయం మంజూరు చేసింది. ప్రస్తుతం భవన నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. . మైసమ్మ తల్లి ఆశీర్వాదం తో బాచరం గ్రామం లో కె ఎల్ ఐ కాల్వకోసం 36 కోట్ల రూపాయల తో పనులు ప్రారంభించడం జరిగినది. జూనియర్ కాలేజ్ మంజూరు అయింది. బీ ఆర్ ఎస్ చేస్తున అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నారు. ప్రజలు అన్ని గమనిస్తే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ రేణుక. మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య. మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రావు. మైసమ్మ డైరెక్టర్ అశోక్ రెడ్డి. మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ తదితరులు పాల్గోన్నారు.

## తమ్ముడిని నరికిచంపిన అన్న



**హైదరాబాద్** ఫిలిం నగర్ పోలీసు పరిధిలో దారుణం జరిగింది. తోడబుట్టిన తమ్ముడ్ని సొంత అన్న దారుణంగా హత్య చేసాడు. భార్యను లైంగికంగా వేధిస్తున్నాడని అనుమానంతో తమ్ముడు సజ్జిద్ అహ్మద్ ను అన్న షబ్బీర్ అహ్మద్ నరికి చంపాడు. గురువారం ల్లవారుజామున రెండు గంటలకు బసవ తారక నగర్ లో ఘటన జరిగింది. హత్యల చేసిన తరువాత నిందితుడు స్వయంగా పోలీసులకి ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు.

## నగదు స్వాధీనం

**హైదరాబాద్** బుధవారం రాత్రి పురానాపూల్ బ్రిడ్జి వద్ద తనిఖీలు నిర్వహిస్తున్ పోలీసులకు ఓ ద్విచక్ర వాహనదారుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అతనిని ఆపి వాహనాన్నిసోదాలు చేసారు. అతని వద్ద నుండి 18 లక్షల రూపాయల నగదు లభ్యమయ్యాయి. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులు రోహిత్ అనే సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను హమీదుల్లా ఖాన్ అనే వ్యక్తి కోసం కలెక్షన్ ఏజెంట్గా పని చేస్తున్నట్లు వెల్లడయ్యింది.లెక్కలేని మరో 17 లక్షల 50 వేల రూపాయలు ముషీరాబాద్ లోని స్క్రాప్ దుకాణంలో ఉన్నట్లు సదరు వ్యక్తి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో మొత్తం 35 లక్షల 50 వేల రూపాయల లెక్కలేని డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నామని హైదరాబాద్ అదనపు కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్ వెల్లడించారు.

## బతుకమ్మ చీరలపై మహిళల ఆగ్రహం

**వైరా** బతుకమ్మ చీరలను మహిళలు విసిరేసారు. నాణ్యత లేని చీరలు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసారు. కేసిఆర్ కుటుంబ సభ్యులు ఇలాంటి చీరలు కట్టుకుంటారా అంటూ నిలదీసారు. వైరానియోజకవర్గం కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామ పంచాయితీలో బతకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు బతుకమ్మ చీరలు చూసి అసహనం వ్యక్తం చేసారు. నాణ్యత లేనిచీరెలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు..బతుకమ్మ చీరలు బొంతలకి , తాళ్ళకి నారుమళ్లు దగ్గర బెదురు పెట్టడానికి వాడుకుంటున్నామన్నారు. నాసిరకం చీరలు మాకు వద్దని అందరు చీరెలనువిసిరేసి కేసిఆర్, మీ కవితమ్మను ఈ చీరెలు కట్టోకోమని చెప్పు, పేద అడపడచులు అంటే ఇంత చిన్న చూపా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. 3 సంవత్సరాల నుంచి ఇచ్చిన చీరలు అలానే వున్నాయనిఎవరు కట్టుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు.

## సుద్దేపల్లిలో తుమ్మల పర్యటన

**ఖమ్మం** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గురువారం పర్యటించారు. సుద్దేపల్లిలో విస్తృతస్థాయి సమావేశానికి అయన హాజరైయారు. గ్రామానికివచ్చిన తుమ్మల నాగేశ్వరావు కు గ్రామస్థులుఘన స్వాగతం పలికారు.

## అచ్చంపేట నియోజకవర్గంలో బీఆరెస్‌కు షాక్

**అచ్చంపేట** అచ్చంపేట నియోజకవర్గంలో బీఆరెస్ కు షాక్ తాకింది. అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన జెడ్పీటీసీలు, పలువురు ముఖ్య నేతలు, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. జెడ్పీటీసీలు ప్రతాప్ రెడ్డి, మంత్రియా నాయక్, ఎంపీపీ అరుణ నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి సీఎం రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సీఎం రెడ్డి, బీఆరెస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, ఇతరనేతలు కాంగ్రెస్ కండూవ కప్పుకున్నారు. వారిని తన జూబ్లీహిల్స్ నివాసంలో కండువా కప్పి పార్టీలోకి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

## మైనంపల్లి ఓటమే లక్ష్యం

**అల్వాల్** మైనంపల్లి హనుమంతరావుకు కాంగ్రెస్ పార్టీ రెండు టికెట్లు కేటాయించడం, బీసీ నాయకుడైన తనను చిన్నచూపు చూడడం మూలంగానే పార్టీని వీడినట్లు నంది కంటి శ్రీధర్ తెలిపారు. ఇటీవల అధికారపార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన వారికి ఇష్టరీతిగా టికెట్లను కేటాయించడం మూలంగానే కన్నతల్లి లాంటి కాంగ్రెస్ ను విడానాడాల్సి వచ్చిందని అన్నారు. కేటీఆర్ సమక్షంలో మల్కాజిగిరి నియోజకవర్గం లోనిఏడు డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులతో భారాసలో చేరినట్లు అని తెలిపారు. ఆధిష్టానం అవకాశం ఇస్తే మల్కాజిగిరిలో పోటీ చేసేందుకు సిద్ధమని శ్రీధర్ స్పష్టం చేశారు. భారాస పార్టీకి కట్టుబడి ఉంటాననిఅన్నారు. మైనంపల్లి హనుమంతరావు ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. భారాస మల్కాజ్గిరి టికెట్ ఎవరికి కేటాయించినా సమిష్టిగా పనిచేసి గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.మల్కాజ్గిరి ఎమ్మెల్యేగా మైనంపల్లి హనుమంతరావు తనను తన క్యాడర్ ను అనేకసార్లు ఇబ్బందులకు గురిచేసి అక్రమ కేసులు బనాయించారని అన్నారు. 34 మందికి బీసీలకు టికెట్లు ఇస్తామని కాంగ్రెస్‌చెప్పిన మాటకు కట్టుబడి లేనందుని పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు.

## బీజేపీ కార్యాలయ ముట్టడికి ఆప్ యత్నం

**హైదరాబాద్** ఆమ్ ఆద్మీ పార్టీ నేతలపై సీబీఐ, ఈడి దాడులకు నిరసనగా హైదరాబాద్ నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయ ముట్టడికి ఆ పార్టీ నేతలు ప్రయత్నం చేసారు. వారిని పోలీసులు బారిగేట్లు వేసి అడ్డుకున్నారు.ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తో పాటు పలువురు నాయకులను పోలీసులు అరెస్ట్ చేసారు. ఆప్ నాయకులకు పోలీసులకు తీవ్ర వాగ్వాదం, తోపులాట జరగడంతో కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొంది. ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై సీబీఐ తప్పుడు కేసులు పెట్టడాన్ని సుధాకర్ ఖండించారు. .

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై రౌడీ షీట్ తెరవాలి

రాచకొండఎల్బీనగర్ లో పోస్టర్ల కలకలం సృష్టించాయి. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలంటూ పోస్టర్లు వెలిసాయి. గతంలో ప్రముఖుల పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దాడి చేసారు. ఆయన పై ఎందుకు రౌడీ షీట్ ఓపెన్ చేయలేదంటూ ప్రశ్నిస్తూ పోస్టర్లు వెలిసాయి. ఇలాంటి రౌడీ రాజ్యం పై కేంద్ర ప్రభుత్వానికి/ రాష్ట్ర గవర్నర్ కి ఫిర్యాదు చేయనున్నాను. మీరు నాతో కలసి వచ్చే వాళ్ళు రావాలని ఫోన్ 8978796777 తో చంపాపేట్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పోస్టర్లలో పేర్కొన్నారు.

## ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ సేల్..

### అమితాబ్ బచ్చన్‌కు రూ.10లక్షలు జరిమానా




**న్యూ ఢిల్లీ :** పండుగ సీజన్ సందర్భంగా ప్రముఖ ఆన్‌లైన్ రిటైల్ పోర్టల్ ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ సేల్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈనెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ 'బిగ్ బిలియన్ డేస్' పేరుతో భారీ సేల్ నిర్వహిస్తోంది. ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులపై భారీ డిస్కౌంట్ ఆఫర్ పెట్టింది. అయితే ఈ సేల్‌కు సంబంధించి బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ తో ఓ ప్రకటన చేసింది. ఇందుకు సంబంధించిన ప్రకటనను ఇటీవలే విడుదల చేసింది. అయితే, ఈ ప్రకటనపై ఇప్పుడు వివాదం రాజుకుంది. ఈ వివాదంతో బిగ్‌బీ కూడా చిక్కుల్లో పడ్డారు.ఫ్లిప్‌కార్ట్ ప్రకటనపై ఆల్ ఇండియా ట్రేడర్స్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ ప్రకటన ప్రజలను తప్పుదోవ పట్టించేదిలా ఉందని, చిన్న వర్తకులకు వ్యతిరేకంగా ఉందని సీఏఐటీ ఆరోపించింది. ఈ మేరకు ఫ్లిప్‌కార్ట్‌పై చర్యలు తీసుకోవాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల పరిరక్షణ విభాగానికి ఫిర్యాదు చేసింది. అదేవిధంగా ఈ యాడ్‌లో నటించిన అమితాబ్‌పై కూడా చర్యలు తీసుకోవాలని కోరింది. ఆయన చేసిన యాడ్ భారతదేశంలోని రిటైలర్‌లకు బాగా నష్టం వాటిల్లేలా ఉందని పేర్కొంది. ఈ ప్రకటనను వెంటనే తొలగించడమే కాకుండా ఫ్లిప్‌కార్ట్, అమితాబ్‌కు రూ.10లక్షలు చొప్పున జరిమానా విధించాలని డిమాండ్ చేసింది.

## మళ్లీ నివురుగప్పిన నిప్పులా ఆదిలాబాద్

**అదిలాబాద్ :** ఆదివాసీల నిరసనలతో ఆదిలాబాద్ నివురు గప్పిన నిప్పులా మారింది. జల్ జంగిల్ జమీన్ అంటూ ఆదివాసీలు మరోసారి జంగ్ రన్ మోగించడం.. తమ భూములకు పట్టాల్వించాలంటూ డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుండి ప్రగతి భవన్ కు మహా పాదయాత్ర చేపట్టడం.. ఆ యాత్రను పోలీసులు భగ్నం చేయడం ఇందుకుకారణమైంది. అక్టోబర్ 2 న ఆదిలాబాద్ జిల్లా మావల మండలం కొమురంభీం కాలనీ నుండి మొదలైన మహాపాదయాత్ర నేరడిగొండకు చేరుకోగానే అక్టోబర్ 4 బుదవారం అర్ధరాత్రి పోలీసులు పాదయాత్రనుభగ్నం చేయండతో ఆదివాసీలు ఒక్కసారిగా భగ్గుమన్నారు. శాంతియుతంగా చేస్తున్న పాదయాత్రను భగ్నం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మావల బైపాస్ వద్ద జాతీయ రహదారి 44 పై బైటాయించి ృ ందోళనకు దిగారు. పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారడంతో భారీగా పోలీసులు మోహరించారు. కొమురంభీం కాలనీ ఆదివాసులకు పట్టాల విషయంలో స్పష్టమైన హామీ వచ్చేంత వరకు ఆందోళన ృఆపమంటూ తేల్చి చెప్పారు తుడుందెబ్బ నేతలుఆదివాసీ హక్కులను కాపాడాలనీ.. అర్హులందరికీ ఇళ్లస్థలాలు, స్థలాలున్న వారికి పట్టాలు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ ఆద్వర్యంలో ఆందోళనకు గారు. శాంతియుతంగా సాగుతున్న మహా పాదయాత్రను నేరడిగొండ వద్ద భగ్నం చేసి ఆదివాసీలను అర్ధరాత్రి నుండి నిర్బందించడాన్ని వ్యతిరేకిస్తూ తుడుందెబ్బ నేతలు రోడ్డెక్కారు. పది గంటలుగా 150 ఆదివాసీలను పాదయాత్ర నుండి అరెస్ట్ చేసి ఆదిలాబాద్ కు తరలిస్తామంటూ బస్ లో తీసుకొచ్చి మావల వద్దే నిలిపి వేశారని.. ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పకుండా అటు పోలీస్ స్టేషన్ కు సైతం తరలించకుండా నిలిపి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల అదుపులో ఉన్న ఓ మహిళ అస్వస్థకు గురవడంతో ఒక్కసారిగా కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో పక్కనే ఉన్న జాతీయ రహదారిపై బైటాయించి నిరసనకు దిగారు. తమను కలెక్టరేట్ కు తరలించాలని.. లేదంటే ప్రగతి భవన్ కు పాదయాత్రగా వెళ్లేందుకు అనుమతివ్వాలని లేదంటూ ఆందోళనను మరింత ఉదృతం చేస్తామని ఆగ్రహం వ్యక్తంచేశారు ఆదివాసీలు. ఘటన స్థలానికి చేరుకున్న ఆదిలాబాద్ డీఎస్పీ ఉదయ్ రెడ్డి ఆందోళనకారులకు నచ్చ జెప్పి కలెక్టరేట్ కు తరలించడంతో మహా పాదయాత్ర ఆందోళనకు తాత్కాలికంగా బ్రేక్ పడింది.కలెక్టరేట్ తో చర్చించిన తర్వాత సరైన హామీ లభించకపోతే తమ తదుపరి కార్యచరణ ప్రకటిస్తామని ఆదిలాబాద్ ఆదివాసీ తుడుందెబ్బ అద్యక్షుడు గెడం గణేష్ తెలిపాడు.

కొమురంభీం కాలనీలోనిసర్వే నెంబర్ 72 లోని 80 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆదివాసీలకు అందించి.. పట్టాలు ఇవ్వాలని.. గృహలక్ష్మి పథకం కింద నిదులు విడుదల చేసి ఆదివాసీలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ ఉద్యమ తీవ్రతను అదికారులు అంచనా వేయలేరని.. జల్ జంగిల్ జమీన్ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్దం అని తెలిపారు తుడుందెబ్బ అద్యక్షుడు గెడం గణేష్

# విజయ్ లియో 19న విడుదలకు సన్నాహాలు



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'లియో' త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా.. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అక్టోబర్ 19న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్, టైటిల్ ప్రోమో గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ లాంచ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న లియో మూవీ ట్రైలర్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ మూవీ ట్రైలర్‌ను అక్టోబర్ 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే డేట్ అయితే చెప్పారు కానీ ట్రైలర్ టైం చెప్పకపోవడంతో విజయ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఒక సాలిడ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇక 'మాస్టర్' తర్వాత విజయ్-లోకేశ్ కాంబోలో వస్తోన్న రెండో చిత్రమిది.ఇదిలా ఉండగా.. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తయింది. సెన్సార్ లియో సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేసింది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. రెండు గంటల నలభై నిమిషాల రన్‌టైమ్‌తో ఈ సినిమా ప్రదర్శితం కానుంది. ఇక రన్ టైమ్ ఈ సినిమాకు కలిసొచ్చేలానే ఉంది

# సలార్ మూవీపై పెరుగుతున్న క్రేజీ

## - రెండు ట్రైలర్ల విడుదలకు సన్నాహాలు




ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన ఎంటర్‌టైనర్ 'సలార్' . హోంబలే ఫిల్మ్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా విడుదల చేయడానికి రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే! పలు వాయిదాల తర్వాత ఈ చిత్రం తేదీని ప్రకటించారు నిర్మాతలు. డిసెంబర్ 22న పాన ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విషయమై ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. సినిమా వాయిదా పడినా కనీసం ట్రైలర్ అయినా సమయానికి రిలీజ్ చేయాలని ఫ్యాన్స కోరుతున్నారు. దీంతో 'సలార్'కు రెండు ట్రైలర్లను విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఒక ట్రైలర్‌ను విడుదల చేయడానికి సర్వం సిద్ధం చేస్తున్నారట. అలాగే నవంబర్ చివర్లో మరో ట్రెలర్‌ను తీసుకురావడానికి ప్లాన చేస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన పోస్టులు ఎక్స్ (ట్విట్టర్)లో హల్‌చల్ చేస్తున్నాయి. అయితే దీనిపై నిర్మాణ సంస్థ అధికారిక ప్రకటన ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే సలార్' టీజర్ ఎంతగా సంచలనం సృష్టించిందో తెలిసిందే! హీరోని ఎలివేట్ చేస్తూ టీనూ ఆనంద్ చెప్పిన సింపుల్ ఇంగ్లీష్ డైలాగ్స్ ప్రేక్షకుల్ని ఎంతగానో అలరించాయి. పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ సరసన శ్రుతీహాసన కథానాయికగా నటిస్తోంది. జగపతిబాబు, ఈశ్వరీరావు, శ్రియారెడ్డి కీలక పాత్రధారులు.

# ధోనీతో రణ్‌వీర్ భేటీ



టీమ్ ఇండియా మాజీ క్రికెటర్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ని బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరూ కాసేపు సరదాగా మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో ధోనీ బుగ్గపై రణ్‌వీర్ ముద్దు పెట్టారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రణ్‌వీర్ ఇన్‌స్టా వేదికగా పోస్టు చేశారు. ఈ ఫొటోలకు 'మేరే మహీ..' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.కాగా, టాలీవుడ్ స్టార్ హీరో రామ్‌చరణ్ కూడా మహీని కలిసిన విషయం తెలిసిందే. బుధవారం ముంబైలో ధోనీని కలిశారు. వీరిద్దరూ ఒక యాడ్ షూట్ కోసం కలుసుకున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మిస్టర్ కూల్‌తో మెగా పవర్ స్టార్ మీట్‌కు సంబంధించిన ఫొటోలు కూడా ఇప్పటికే నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు ధోనీ కొత్త లుక్‌లో దర్శనమిస్తున్నాడు. చాలా స్టయిలిష్ లుక్‌తో అభిమానుల్ని అట్రాక్ట్ చేస్తున్నాడు. కొత్త తరహా హెయిర్ స్టయిల్‌తో డిఫరెంట్‌గా కనిపిస్తున్నాడు. కెరీర్ ఆరంభంలో టార్జన్ తరహా హెయిర్ స్టయిల్‌తో కిక్ ఇచ్చిన ధోనీ, మళ్లీ ఇప్పుడు దాదాపు అలాంటి హెయిర్ స్టయిల్‌తో ఆకట్టుకుంటున్నాడు. యాడ్ షూట్ కోసమే ధోనీ ఇలా కొత్త లుక్‌కు మారినట్లు తెలుస్తోంది.

# జనవరి 13న 'సైంధవ్'



విక్టరీ వెంకటేష్ ల్యాండ్‌మార్క్ 75వ చిత్రం సైంధవ్. వెరీ ట్యాలెంటెడ్ హిట్ వర్స్ ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మాణం ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం సంక్రాంతికి ప్రేక్షకులముందుకు రానుంది. యూనిక్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని విడుదల చేయడానికి పండుగ సీజన్ బెస్ట్ ఛాయిస్.మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేసినట్లుగా, జనవరి 13 న పండుగకు ఒక రోజు ముందు సైంధవ్ రాబోతున్నాడు. పోస్టర్‌లోవెంకటేష్, బేబీ సారాతో కనిపించారు.వెంకటేష్‌కు సంక్రాంతి మోస్ట్ సక్సెస్ ఫుల్ సీజన్. లాంగ్ హాలీడేస్ సినిమాకి అడ్వాంటేజ్ కానున్నాయి. అంతేకాకుండా, ఈ పాన్ ఇండియా చిత్రాన్ని జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి మేకర్స్ కు తగినంత సమయం లభిస్తుంది.సినిమాలోని ఎనిమిది పాత్రలు- వెంకటేష్, నవాజుద్దీన్ సిద్దిక్, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్ డిఫరెంట్ పోస్టర్ల ద్వారా పరిచయమయ్యారు.పాపులర్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా, ఎస్ మణికందన్ డీవోపీగా పని చేస్తున్నారు. గ్యారీ బిహెచ్ ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. కిషోర్ తాళ్లూరు సహ నిర్మాత.సైంధవ్ షూటింగ్ పార్ట్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ సినిమా అన్ని దక్షిణాది భాషలతో పాటు హిందీలోనూ విడుదల కానుంది.తారాగణం: వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్



# వినోదాత్మకంగా రూల్స్‌రంజన్ మూవీ

## - నేడు థియేటర్లలో విడుదలకు సిద్ధం

కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటించిన మచ్ అవైటెడ్ మూవీ 'రూల్స్ రంజన్'. సుప్రసిద్ధ నిర్మాత ఎ.ఎం.రత్నం తనయుడు రత్నం కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మురళీ కృష్ణ వేమూరి, దివ్యాంగ్ లావానియా నిర్మించారు. పూర్తి వినోదాత్మకంగా రూపొందిన ఈ సినిమా అక్టోబర్ 6న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో గురువారం విలేఖర్లతో ముచ్చటించిన దర్శకుడు రత్నం కృష్ణ చిత్రానికి సంబంధించిన పలు విశేషాలను పంచుకున్నారు. కొందరు హీరోలకు కథలు వినిపించినా కూడా మీ ఓన్ ప్రొడక్షన్ హౌస్ లో అయితే చేద్దాం అనేవాళ్ళు. అలాగే మధ్యలో నాన్నగారు నిర్మించిన పలు సినిమాల ప్రొడక్షన్ బాధ్యతలు చూసుకున్నాను. ఇలా పలు కారణాల వల్ల దర్శకుడిగా ఎక్కువ సినిమాలు చేయలేకపోయాను. ఆలస్యంగా, అప్పటికప్పుడు విడుదల చేయడం వల్ల తెలుగు ప్రేక్షకులకు కావల్సినంత చేరువ కాలేదు. అయితే తెలుగు సినిమా అయినప్పటికీ విడుదల రోజు చెన్నై నుంచి దాదాపు 50 ఫోన్లు వచ్చాయి సినిమా బాగుందని. ఆ తర్వాత తమిళ్ లో డబ్ చేసి విడుదల చేస్తే మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రేక్షకులు కూడా వినోదమే కోరుకుంటున్నారు. అందుకే ఇప్పుడు రూల్స్ రంజన్ తో అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ చేశాను. ఫస్టాఫ్ యూత్ ఫుల్ గా, సెకండాఫ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఉంటుంది. సినిమా ఆద్యంతం వినోదభరితంగా హాయిగా నవ్వుకునేలా ఉంటుంది. నా ఫ్రెండ్స్ కొందరు ఎస్.ఆర్. కళ్యాణ మండపం సినిమా చూసి కిరణ్ పేరు సూచించారు. అయితే కిరణ్ అప్పటికే పలు కమిట్ అయ్యి ఉండటంతో నన్ను కలిసి ఈ సినిమా చేయలేనని చెప్పేద్దాం అనుకున్నారట. కానీ కథ విన్నాక ఆయనకు బాగా నచ్చడంతో సినిమా చేస్తానన్నారు. నేను కూడా ఆయన కోసం వెయిట్ చేసి సినిమా పూర్తి చేశాను. కిరణ్ మంచి క్రియేటర్. మా ఇద్దరికీ బాగా సింక్ అయిందన్నారు.

# వసంతాలు పూర్తి చేసుకున్న సత్యానంద్

## అభినందనలు తెలియచేసిన చిరంజీవి



పాపులర్ డైలాగ్, స్క్రిప్ట్ రైటర్ సత్యానంద్ రచయితగా తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో విజయవంతంగా 50 వసంతాలు పూర్తి చేసుకున్నారు. 1973లో సూపర్ స్టార్ కృష్ణ ఐకానిక్ సినిమా ఆదుర్తి సుబ్బారావు డైరెక్ట్ చేసిన మాయదారి మల్లిగాడుతో అసిస్టెంట్ డైరెక్టర్, అసిస్టెంట్ రైటర్‌గా సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చారు సత్యానంద్. సత్యానంద్ మెమొరబుల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. బావోద్వేగ సందేశాన్ని అందరితో పంచుకున్నాడు మెగాస్టార్ చిరంజీవి ప్రియ మిత్రులు.. నాకు అత్యంత ఆప్తులు, మృదు భాషి , సౌమ్యులు, సత్యానంద్ తన సినీ ప్రస్థానంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు నా హృదయ పూర్వక ఆత్మీయ శుభాకాంక్షలు. ఆయనతో నా వ్యక్తిగత అనుబంధం, నేను నటించిన చాలా చిత్రాల్లో ఆయన పోషించిన పాత్ర ఎంతో ప్రగాఢమైనది. ఎన్నెన్నో విజయవంతమైన చిత్రాలకి స్క్రిప్ట్ సమకూర్చి, పదునైన డైలాగ్స్ రాసి, మరెన్నో చిత్రాలకు స్క్రిప్ట్ డాక్టర్‌గా వుంటూ , ఎంతో మంది నేటి రచయితలకు, దర్శకులకు , నటులకు ఒక మెంటార్‌గా, గైడింగ్ ఫోర్స్‌గా, గొప్ప సపోర్ట్ సిస్టమ్‌గా వుంటూ.. సినిమాను ప్రేమిస్తూ , సినిమానే ఆస్వాదిస్తూ , సినిమాని తన జీవన విధానం గా మలచుకున్న నిత్య సినీవిద్యార్థి, తరతరాల సినీ ప్రముఖులనీదరికీ..మీరిలాగే మీ సినీ పరిజ్ఞానాన్ని , సినీ ప్రేమని, అందరికీ పంచుతూ, మరెన్నో చిత్రాల విజయాలకు సంధాన కర్తగా, మరో అర్ధ శతాబ్దంపాటు ఇంతే ఎనర్జీతో ఉండాలని ఆశిస్తున్నానని సుదీర్ఘ సందేశాన్ని పోస్ట్ చేశారు. తన సోదరులు నాగబాబు, పవన్ కల్యాణ్‌తో కలిసి సత్యానంద్‌తో దిగిన ఫొటోతోపాటు మరో స్టిల్‌ను ట్వీట్ చేశాడు మెగాస్టార్ చిరంజీవి. ఇప్పుడీ త్రోబ్యాక్ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# తలసానికి ఓటమి భయమా.?

## బిజెపి కార్పొరేటర్లకు గాలమా.?



**- సనత్ నగర్ నియోజకవర్గంలో తలసాని కి అన్ని తలనొప్పులేనా.?**

**- తలసాని కార్యకర్తలను పట్టించుకోలేదని బీఆర్ఎస్ కార్యకర్తల అలక**

**- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కంటే ఇతర పార్టీ కార్యకర్తలకే ఎక్కువ మర్యాదలా.?**

**- భారీ నజరానా తో పార్టీ మారనున్న బిజెపి కార్పొరేటర్లు.?**

హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాదులో ఏ పార్టీలో ఉన్న తనకంటూ ఓ బలాన్ని ఓ బలగాన్ని తయారు చేసుకుంటూ తాను చెప్పినట్టు నడుచుకునేటట్టు నాయకుల్ని కార్యకర్తలు తన చెప్పు చేతుల్లో ఉంచుకునేటట్టు చేసే నాయకుడు సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. జంట నగరాల్లోనే కాకుండా రాష్ట్రం మొత్తంలో తనకంటూ ఒక ప్రత్యేకతను గుర్తింపుని తెచ్చుకున్న తలసాని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సనత్ నగర్ నియోజకవర్గం నుండి పార్టీ అభ్యర్థిగా కెసిఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈసారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సనత్ నగర్ నియోజకవర్గంలో పోటీ చాలా తీవ్రంగా ఉండడంతో పాటు తలసాని శ్రీనివాస్ యాదవ్ కు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకుల నుండి తలనొప్పులు వస్తున్నాయని సొంత పార్టీ కార్యకర్తలను పట్టించుకోకుండా ఇతర పార్టీ నాయకుల్ని పట్టించుకుంటున్నాడని చాలామంది సీనియర్ నాయకులు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఈసారి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓటమి తప్పదని, ఓటమి భయం పట్టుకున్నదని గత ఎన్నికల్లోనే శతవిధాల ప్రయత్నిస్తే చివరికి విజయం సాధించారని ఈసారి మాత్రం విజయ అవకాశాలు చాలా చాలా తక్కువగా ఉన్నాయని సనత్ నగర్ నియోజకవర్గంలో తలసానికి ఓటమి తప్పదు అని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అందుకనే తలసాని తనదైన రాజకీయ శైలితో నియోజకవర్గంలోని ఇద్దరు బిజెపి కార్పొరేటర్ లను మంచిగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకొచ్చేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నారని ఆ కార్పొరేటర్లకు తలసాని భారీ నజరానా దాదాపుగా 5 కోట్ల వరకు భేరసారాలు జరిగినట్టు వారికో విలువైన కారు కూడా ఇచ్చేందుకు ఒప్పందం జరిగినట్టు బీఆర్ఎస్ కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. మరి ఇది ఎంతవరకు నిజమన్నది మరికొన్ని రోజులు గడిస్తే తప్ప తెలిసే విధంగా లేదు. పార్టీ జెండాలు మోసి రేయనక పగలనకా పార్టీ గురించి కష్టపడితే మాలాంటి కార్యకర్తలకు సనత్ నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీలో విలువలేదని తలసాని మీదనే వ్యతిరేకతతో బిజెపి పార్టీ నుంచి ఆ నాయకుల్ని గెలిపిస్తే ఇప్పుడు మళ్ళీ ఆ నాయకులు డబ్బుల కక్కుర్తి పడి బీఆర్ఎస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు చర్చ జరుగుతోంది. బిజెపి పార్టీ విలువలతో కూడిన నాయకులు కార్యకర్తలు ఉంటారని కానీ డబ్బులకు ఆశపడి పార్టీని పార్టీ విలువలను అమ్ముకునే స్థాయికి కార్పొరేటర్లు చేరతారా అని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడడంతో ఎలాగైనా సరే ఈసారి సనత్ నగర్ నియోజకవర్గం నుంచి గెలుపే లక్ష్యంగా పావులు కలుపుతున్న తలసానికి బేరాసారాలు, రాజకీయ చదరంగం ఆడడంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ కు మించిన నాయకుడు లేరని బీఆర్ఎస్ పార్టీలోనే కార్యకర్తలకు నాయకులకు ఏమాత్రం విలువలేదని అంటే కొత్తగా బిజెపి పార్టీ నుంచి వచ్చే కార్పొరేటర్లకు విలువ ఉంటుందా.? కార్పొరేటర్లతో పదిమంది నాయకులు కూడా ఉండరని అలాంటి కార్పొరేటర్లు పార్టీలోకి తీసుకురావడం వల్ల బీఆర్ఎస్ పార్టీలోని సీనియర్ నాయకులకు తలనొప్పులు వస్తాయని పార్టీలోని ఉన్న కార్యకర్తలతో పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అందరము కృషి చేస్తే విజయ అవకాశాలు ఉంటాయని ఇతర పార్టీ వ్యక్తులను బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకొని వస్తే ఎన్నికల ముందు ప్రజల్లో చులకన అవుతామని పార్టీకి మరింత నష్టం జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు బడుగు బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉన్నదని ఒకరిద్దరు కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చినంత మాత్రాన ఒరిగేది ఏమీ ఉండదని ఈ విషయాన్ని మంత్రి తలసాని గుర్తించాలని కార్యకర్తలు నాయకుల దృష్టికి తీసుకెళుతున్నారు. ఇప్పటికైన పార్టీ పెద్దలు ఆలోచనతో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న కార్యకర్తలను కాపాడుకోవాలని అన్ని విధాల బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉన్నదని తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఓటమి భయంతో కొంతమంది కార్పొరేటర్లను పార్టీలోకి తీసుకొద్దామని ఆలోచన చేస్తున్నారని అలా చేయడం వల్ల బీఆర్ఎస్ పార్టీలోని సీనియర్ నాయకులను కించపరిచినట్లు అవుతుందని తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే తలసానికి తిప్పలు తప్పవని కార్యకర్తలు అంటున్నారు.

### ఎన్నికలు సమీపించడంతో బీఆర్ఎస్ పార్టీ కొత్త ఎత్తుగడలకు పథకం రచించిందా.?

బిజెపి పార్టీ కార్పొరేటర్ లను ఒక్కొక్కరిని బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకొని రావాలని అధిష్టానం సాంకేతాలు పంపించిందా.? అందుకేనేమో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గద్వాల ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, బాగ్ అంబర్ పేట్ డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి ని బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకొని వచ్చారా.? అంబర్ పేట డివిజన్లో కాలేరు వెంకటేష్ కు సొంత పార్టీ నాయకులే తలనొప్పులుగా మారారని అందుకనే బిజెపి పార్టీ బాగ్ అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ ను పార్టీలోకి తీసుకొని వచ్చారా.? గ్రేటర్ హైదరాబాదులో బిజెపి కార్పొరేటర్ లను బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకొని రావాలని పథకం పన్నారా.? అందుకేనా సనత్ నగర్ డివిజన్ లో ఇద్దరు బిజెపి కార్పొరేటర్లతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మంతనాలు జరిపారని బీఆర్ఎస్ కార్యకర్తల గుసగుసలు. బిజెపి కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను పార్టీ విలువలను మరచి కాసులకు కక్కుర్తి పడి పార్టీని మారుతున్నారంటే బిజెపి కార్పొరేటర్లకు విలువలు లేవా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను కాదని బిజెపి పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపిస్తే చివరికి బిజెపి పార్టీ కార్పొరేటర్లు విలువలు లేకుండా కాసులకు కక్కుర్తి పడి బిజెపి పార్టీ విధివిధానాలను అమ్ముకోవడానికి సిద్ధమవుతున్నారంటే రాబోయే రేపటి తరానికి బిజెపి నాయకులు చెప్పే సమాధానం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ తన అంగ బలాన్ని అర్థ బలాన్ని ఉపయోగిస్తున్నారని గెలిచాక ఇప్పుడు వచ్చే కార్పొరేటర్లకు విలువ ఉంటుందా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## నేపాల్‌లో చైనా ఆటలకు చెక్ పెట్టిన భారత్ !.



నేపాల్ ( ప్రశ్న న్యూస్) :చైనా రుణంతో నేపాల్‌లోని లుంబినీ, పోఖ్రాలలో నిర్మితమైన రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉపయోగంలో లేనివిగా మారాయి. ఈ రెండు విమానాశ్రయాల్లో టెర్మినల్ భవనం నుంచి రన్‌వే వరకు నిర్మాణం చాలా కాలం క్రితమే పూర్తయింది. ప్రతిరోజూ ఒకటోరెండో దేశీయ విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ అవుతున్నాయి. అయితే ఈ విమానాశ్రయాలు ఇప్పటికీ అంతర్జాతీయ విమానాల రాక కోసం వేచి చూస్తున్నాయి. ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని చూసి వ్యాపార దృష్టితో పెద్దఎత్తున అప్పులు చేసి, భూములు కొని, విలాసవంతమైన హోటళ్లను నిర్మించినవారు ఇప్పుడు ఆదాయం లభించక ఇబ్బందులు పడుతున్నారు. ఈ హోటళ్లు నిత్యం ఖాళీగా కనిపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం లక్షల మంది బౌద్ధ పర్యాటకులు లుంబినీని సందర్శిస్తారు. అయితే వారిలో ఎక్కువ మంది ఖాట్మండు నుండి దేశీయ విమానాల ద్వారా నగరానికి చేరుకుంటారు. పోఖ్రాలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇక్కడ అంతర్జాతీయ విమానాశ్రయాలు నిర్మించినా పర్యాటకుల సంఖ్య ఆశించిన స్థాయిలో పెరగకపోవడానికి భారత్, చైనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలే కారణమని నేపాల్ బావిస్తోంది. లుంబినీ డెవలప్‌మెంట్ ట్రస్ట్ తెలిపిన వివరాల ప్రకారం 2022లో నేపాల్ ప్రభుత్వం చైనా రుణంతో గౌతమబుద్ధ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి 76 మిలియన్ డాలర్ల మొత్తాన్ని వెచ్చించింది. గత ఏడాది మేలో ఈ విమానాశ్రయం కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ విమానాశ్రయం కారణంగా పర్యాటకులు రాజధాని ఖాట్మండు నుండి 250 కిలోమీటర్ల దూరం ప్రయాణించే బదులు నేరుగా లుంబినీకి చేరుకోవచ్చు. అయినప్పటికీ పర్యాటకుల సంఖ్యలో ఊహించిన పెరుగుదల కనిపించడం లేదు. లుంబినీ విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ విమానాలు క్రమం తప్పకుండా నడిస్తే విదేశీ పర్యాటకుల రాక పెరుగుతుందని విమానయాన, పర్యాటక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే భారత్ తన గగనతలం గుండా విమానాలు పశ్చిమ దిశగా వెళ్లేందుకు నిరాకరించిందని నేపాలీ అధికారులు చెబుతున్నారు. దీని ప్రకారం చూస్తే గౌతమ బుద్ధ విమానాశ్రయానికి చేరుకోవడానికి విమానాలేవీ భారతదేశం మీదుగా ప్రయాణించలేవు. చిన్న విమానాలకు మాత్రమే మినహాయింపు ఉంది. గత ఏడాది డిసెంబర్‌లో భారత్, చైనా సైన్యాల మధ్య ఘర్షణ జరిగింది. గౌతమబుద్ధ విమానాశ్రయం ట్రాఫిక్ కోసం తెరిచిన ఏడు నెలలకే ఈ ఘటన జరిగింది. ఇందులో రెండు వైపుల సైనికులు చనిపోయారు. కాగా ఖాట్మండు విమానాశ్రయం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. 2015లో సంభవించిన శక్తివంతమైన భూకంపం కారణంగా దీనిని కొంతకాలం మూసివేశారు. పోఖ్రాలోని మూడో అంతర్జాతీయ విమానాశ్రయం కూడా లుంబినీ తరహా సంక్షోభాన్నే ఎదుర్కొంటోంది. పోఖ్రాలో అన్నపూర్ణ పర్వతాల అద్భుతమైన దృశ్యాలు కనువిందు చేస్తాయి. వీటిని చూసేందుకు ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ఈ ఏడాది జనవరిలో కొత్తగా నియమితులైన నేపాల్ ప్రధానమంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించారు.

## అఫ్ఘాన్ శరణార్థులపై పాకిస్తాన్ సంచలన నిర్ణయం

**ఇస్లామాబాద్ ( ప్రశ్న న్యూస్)** : దాయాది దేశం పాకిస్తాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ దేశంలో ఉన్న అఫ్ఘానిస్థాన్‌కు చెందిన శరణార్థులను వెంటనే పాకిస్తాన్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేనిపక్షంలో పాకిస్తాన్ నుంచి వారిని తరిమేస్తామని వార్నింగ్ ఇచ్చింది. అయితే, అఫ్ఘానిస్థాన్ నుంచి పాక్‌కు శరణు కోరి వచ్చిన వారి సంఖ్య దాదాపు 17లక్షలకు పైగానే ఉన్నట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. పాకిస్తాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ అనుమతి లేకుండా పాకిస్తాన్‌లోకి వచ్చిన వారు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే తరిమివేస్తామని హెచ్చరించింది. అధికారికంగా అనుమతి పొందిన వారిని కూడా పంపించే ప్రయత్నం చేస్తోందని అక్కడి మీడియా కొన్ని కథనాల్లో పేర్కొంది. ఈ క్రమంలో ఇప్పటికే వందల మందిని గుర్తించి, అదుపులోకి తీసు కున్నట్లు పాక్‌లోని అఫ్ఘానిస్తాన్ రాయబార కార్యాలయం తెలిపింది. ఇదిలాఉండగా.. 2021లో అఫ్ఘాన్‌ను తాలిబాన్లు ఆక్రమించుకున్న తర్వాత అనేక మంది పాక్‌కు శరణా ర్థులుగా వచ్చారు. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం.. దాదాపు 13లక్షల మంది అఎ÷-గాన్ పౌరులు శరణార్థులుగా రిజిస్టర్ చేసుకున్నారు. మరో 8.8లక్షల మంది శరణార్థులుగా ధ్రువీకరణ పొందారు. మరో 17లక్షల మంది అక్రమంగా తమ దేశంలోకి చొరబడ్డారని పాక్ అంతర్గత వ్యవహారాలశాఖ మంత్రి సర్ఫరాజ్ బుగిటి ఇటీవల పేర్కొన్నారు. వచ్చిన వారంతా నవంబర్ 1నాటికి తమ దేశం విడిచి పోవాలని ఆదేశించారు. లేదంటే భద్రతా బలగాల సహాయంతో వారిని గుర్తించి.. బలవంతంగా బహిష్కరిస్తామన్నారు. నవంబర్ తర్వాత పాస్‌పోర్టు లేదా వీసా లేకుండా దేశంలోకి ఎవరినీ అనుమతించమన్నారు. పాకిస్థాన్ పౌరులు కాకున్నా.. ఐడీ కార్డులున్న వారి జాతీయతను గుర్తించేందుకు డీఎన్‌ఏ టెస్టింగ్‌నూ ఉపయోగిస్తామని ఆయన సంచలన కామెంట్స్ చేశారు.

# పేరుకే గ్రేటర్ హైదరాబాద్ ప్రతి గల్లీలో దోమల బెడద

**- సాయంత్రం అయితే దోమలతో బేజార్ - దోమల మందు కూడా కొట్టలేని స్థితిలో జిహెచ్ఎంసి**

**- అధికారుల హస్తంతో ఫాగింగ్ వెనుక భారీ దోపిడీ - తూతూ మంత్రంగా ఫాగింగ్, నిధులన్నీ స్వాహా**

**- ఫాగింగ్ అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విభాగం పూర్తిగా విఫలం**

**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో )**



పేరుకే గేటర్ హైదరాబాద్ సాయంత్రం అయితే ప్రతి గల్లీలో దోమల బెడద తప్పడం లేదు. దోమల మందు కూడా కొట్టలేని స్థితిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలన సాగిస్తోంది. గ్రేటర్ హైదరాబాదులో దోమలతో ప్రజలు బేజారు అవుతూ డెంగు, మలేరియా లాంటి వ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రులలో రోజుకి ఎంతోమంది బాధితులు వస్తున్నారని దోమల మందు కూడా పూర్తిస్థాయిలో కొట్టలేని దుస్థితిలో జిహెచ్ఎంసి అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు సైతం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం విచిత్రంగా ఉందని ప్రతి గల్లీలో దోమలతో బేజారు అవుతూ సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. దోమల మందు పక్కదారి పడుతుందని కాగితాలలో మాత్రం దోమల మందు కొడుతూ ఉంటారు వాస్తవానికి ఫాగింగ్ ఎక్కడ జరగడం లేదని ఎక్కడో ఒక దగ్గర ఆన్లైన్ ఫిర్యాదులు చేస్తే తూతూ మంత్రంగా కొట్టి దోమల మందు పెట్రోల్ పక్కదారి పడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కిందిస్థాయి సిబ్బంది నుండి ఉన్నతస్థాయి అధికారి వరకు ఈ దోమల మందు దోపిడీలో హస్తము ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ వాసులకు పూర్తిస్థాయిలో ఫాగింగ్ చేయలేని దుస్థితిలో జిహెచ్ఎంసి ఉన్నదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పేరుకు మాత్రం గ్రేటర్ హైదరాబాద్ సమస్యలు మాత్రం విపరీతం ప్రతి గల్లీలో రోడ్లు డ్రైనేజీలు పొంగడం మరెన్నో సమస్యలతో గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు తీవ్ర సతమతమవుతున్న అధికారులు మాత్రం వారి సమస్యలను పట్టించుకోకుండా అందిన కాడికి దోచుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ అధికారులారా మా గల్లీకి దోమల మందు కొట్టండి మహా ప్రభో అని అధికారులకు ఫోన్ చేసి చెప్పినా అధికారులు స్పందించకపోవడంతో డెంగు, మలేరియా జ్వరాలతో ప్రజలు బాధపడుతూ హాస్పిటల్ లో చుట్టూ తిరుగుతున్నామని వర్షాలు పడడంతో దోమలు ఎక్కువ కావడం స్థానిక ప్రజాప్రతినకు తెలిపిన పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పేరుకు మాత్రం అక్కడక్కడ మందు కొడుతూ రెండు గల్లీలో మందు కొట్టి డివిజన్ మొత్తం మందు కొట్టామని స్థానికులతో సంతకాలు తీసుకుని వెళ్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే అధికారులే డ్యూటీ పట్ల పూర్తి నిర్లక్ష్యం వహిస్తే మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ప్రజా ప్రతినిధులు కూడా మా సమస్యలను పట్టించుకోకపోవడంతో మున్సిపల్ అధికారులను ప్రశ్నించే నాయకుల లేకపోవడంతో గ్రేటర్ హైదరాబాద్ లో దోమలు బెడద ఎక్కువగా అయిందని స్థానికులు తెలిపారు.

వానాకాలం చలికాలం దోమలు ఎక్కువగా రావడం ఎన్నో అంటురోగాలు విష జ్వరాలు రావడం అధికారులకు, పాలకులకు తెలియదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయిన మన పాలకులలో, అధికారులలో మాత్రం ఏ మాత్రం

# ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా అంజన్ కుమార్ యాదవ్

**- పార్టీ శ్రేణుల్లో జోరుగా సాగుతున్న చర్చ - టిక్కెట్ ఖరారు తర్వాత భారీ చేరికలకు సన్నాహాలు**

**- నియోజవకవర్గ సమస్యలపై పట్టు బిగిస్తున్న అంజన్ - క్యాడర్ బలోపేతంతో అధికార పార్టీ అభ్యర్థితో హోరాహోరీ**



**ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ జిల్లాలోనే కీలకమైన ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ, సిటీ మాజీ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ నిలవనున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. కాంగ్రెస్ టిక్కెట్ కేటాయింపుల్లో భాగంగా అంజన్ కే దక్కనున్నట్లు జోరుగా చర్చ సాగుతోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈసారి ఎలాగైనా ముషీరాబాద్ గడ్డపై తిరంగ జెండా ఎగరేయాలని అంజన్ భావిస్తున్నారు. పేద ప్రజలు, పీడిత వర్గాల పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అంజన్ నిలదీస్తున్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ప్రజల సమస్యలపై పూర్తి నిర్లక్ష్యం చేశారని కనీస వసంతులకు కూడా కల్పించడంలో ముఠా గోపాల్ పూర్తిగా విఫలం చెందారని ప్రజలు భావిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ వైపు ప్రజలు చూస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఇచ్చిన హామీలను ఏమాత్రం నిలబెట్టుకోలేదని, ఈక్రమంలోనే ఆ పార్టీకి కాంగ్రెస్ భారీ షాక్ ఇవ్వబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.

### సికింద్రాబాద్ బాద్'షా' అంజన్ కుమార్ యాదవ్.

తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాలలో సికింద్రాబాద్ ఒకటి. ఈ మేరకు జంట నగరాల్లో హైదరాబాద్ తో పాటు సికింద్రాబాద్ కీలక స్థానంగా పేరు గడించింది. 2004 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇటు కేంద్రంలో, అటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అంజన్ కుమార్ యాదవ్ ఒక వెలుగు వెలిగారు. రెండోసారి 2009లోనూ కాంగ్రెస్ అభ్యర్థిగా అంజన్ భారీ మెజారిటీతో విజయదుందుభి మోగించారు. 2014 వరకు సికింద్రాబాద్ లోక్ సభ సభ్యుడిగా అంజన్ కొనసాగారు. ఎంపీగా ఉన్నప్పుడు ప్రజల మధ్య ఉండడంతో పాటు వాళ్ళ సమస్యలను తీర్చడంలో ముందున్నారు. అదే కాకుండా కష్టంలో ఉన్న వాళ్లను కూడా ఆర్థికంగా ఆయన ఆదుకున్న నాయకుడు, కార్యకర్తలకు అండగా నిలిచారు. 10 సంవత్సరాల నుండి పార్టీ అధికారంలో లేకున్నా తన కేడర్ను కాపాడుకుంటూ నేనున్నాననే భరోసా ఇచ్చారు. అయితే ఈసారి ముషీరాబాద్ బరిలో అసెంబ్లీకి పోటీ చేసేందుకు అంజన్ సన్నద్ధమవుతున్నారు. ఆయన రాకతో ముషీరాబాద్ ఆనందం వ్యక్తం చేస్తూ అంజన్ కుమార్ యాదవ్ ను తప్పకుండా గెలిపించుకుంటామని బహిరంగంగా తెలపడం విశేషం. ఏది ఏమైనా ముషీరాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం తథ్యం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588